నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
మంగళవారం 03-02-2026 పేజీలు : 23





# ఎట్టకేలకు మత్స్యకారులకు విముక్తి

➡ క్షేమంగా ఇళ్లకు చేరిన మత్స్యకారులు, కుటుంబాల్లో ఆనందం ➡ విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరిపిన రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ➡ విశాఖలో ఘన స్వాగతం పలికి, నిత్యావసర సరుకులు అందజేత





6వ పేజీలో

## వైసీపీ గుర్తింపు రద్దు చేయాలి

• ఈసీకి లేఖ • బూతుల సంస్కృతి ఆ పార్టీ డి.ఎన్.ఎ.లోనే ఉంది • తప్పు చేసిన వారిని శిక్షిస్తే కులాన్ని ఆపాదిస్తే ఎలా? • భీమిలి ఎమ్మెల్యే గంటా



3వ పేజీలో

## సాగరతీరం.. మరణ మృదంగం

➡ సముద్రగర్భంలో జీవరాశులు మృత్యువాత ➡ పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే కారణం ➡ వలలోనూ ప్లాస్టిక్ వ్యర్థాలే..! ➡ తీరంలో ఏటా 400 టన్నుల ప్లాస్టిక్ ➡ అవగాహన కల్పిస్తున్నా స్పందన శూన్యం

3వ పేజీలో




## వెనుకబడిన వర్గాల గృహాలకు
## రూఫ్‌టాప్ సోలార్ ద్వారా లబ్ధి



➡ ఏపీలో దేశానికే ఆదర్శంగా నిలిచే యుటిలిటీ ఆధారిత సోలారీకరణ ప్రాజెక్టు

- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీ తేజ్, ఐఏఎస్

2వ పేజీలో

## పరస్పర సహకారంతో ప్రభుత్వ ఆదాయ వృద్ధికి చర్యలు



3వ పేజీలో

# వెనుకబడిన వర్గాల గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ ద్వారా లబ్ధి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (ఖూూా) మోడల్ ద్వారా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ అమలుపై సామర్థ్య వృద్ధి వర్క్‌షాప్ సోమవారం విశాఖపట్నంలోని లిసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు)లిలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చైర్మన్ ు మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ్ ఇమ్మడి, ఐఏఎస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) డైరెక్టర్ ఆదిత్య ప్రతాప్ సింగ్, ఐపీఎస్, ఎంఎన్ఆర్ఈ సైంటిస్ట్ 'డి' విక్రమ్ ఢాకా, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ూణదీ) ఎనర్జీ స్పెషలిస్ట్ జిగర్ భట్, నాబార్డ్ డీజీఎం దేవవ్రత త్రిపాఠి, కేపీఎంజీ భాగస్వామి అభిషేక్ షా, ఎంఎన్ఆర్ఈ ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఈపీసీ సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండీ పృథ్వీ తేజ్ మాట్లాడుతూ, భారతదేశ వాతావరణ మార్పు కట్టుబాట్లలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పీఎం-సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన కింద ఒక కోటి గృహాలకు సౌర విద్యుత్ అందించేందుకు ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ జాతీయ లక్ష్యానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీ పొందుతున్న, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు రూఫ్‌టాప్ సౌర విద్యుత్ అందించేందుకు దేశంలోనే ప్రత్యేకమైన ముందడుగు వేసిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 94 వేల వినియోగదారులకు 328 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు అయ్యాయని, అందులో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోనే 44,452 కనెక్షన్లకు 142 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని వేగవంతం చేసేందుకు గ్రామ, మండల, డివిజన్, జిల్లా



స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి ప్రచారాలు, కరపత్రాల పంపిణీ చేపట్టామని చెప్పారు. వినియోగదారులకు అనుకూలంగా అప్లికేషన్ ఫీజు, నెట్ మీటరింగ్ చార్జీల మినహాయింపు, ఒకే చోట అన్ని ప్రక్రియలు పూర్తయ్యే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. దరఖాస్తు నుంచి కమిషనింగ్ వరకు అవసరమైన అన్ని రుసుములు ఒకే దశలో వసూలు చేయడం ద్వారా పారదర్శకత, సౌలభ్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈపీసీ సంస్థలు పీఎం సూర్య ఘర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం సగటున 3-4 రోజుల్లో అనుమతులు మంజూరు చేస్తున్నామని, గరిష్టంగా వారం రోజుల్లో ప్రక్రియ పూర్తవుతోందన్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 250 రూఫ్‌టాప్ సౌర కనెక్షన్లు, అంటే 600--750 కిలోవాట్ల సామర్థ్యర్‌శీ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే దీన్ని రోజుకు 1 మెగావాట్టుకు పెంచగలమన్న విశ్వాసం వ్యక్తం చేశారు. వినియోగదారుల ఆధ్వర్య మోడల్‌లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు భాగస్వామ్యం కావడంలో ఉన్న పరిమితులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, యుటిలిటీ లెడ్ మోడల్ ను ప్రవేశపెట్టి మిగిలిన మూలధన వ్యయాన్ని రాష్ట్ర సబ్సిడీ బడ్జెట్ ద్వారా భరించేందుకు నిర్ణయించిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న అర్హులైన గృహ వినియోగదారులు లబ్ధి పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం కింద సుమారు 6 లక్షల వినియోగదారులకు -- 1,200 మెగావాట్ల సామర్థ్యంతో టెండర్లు ఆహ్వానించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల రూఫ్‌టాప్ సౌర కనెక్షన్లు (400 మెగావాట్లు) లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లబ్ధిదారులలో మెజారిటీ నుంచి ఇప్పటికే అంగీకార పత్రాలు పొందామని చెప్పారు. డివిజన్ వారీ క్లస్టర్ విధానంలో టెండర్లు కేటాయించి, మొత్తం లి41 ఈపీసీ సంస్థలకు లెటర్ ఆఫ్ అవార్డ్ (ూాూా)లిలు జారీ చేసినట్టు తెలిపారు. ఇప్పటికే పలు డివిజన్లలో సామగ్రి సరఫరా ప్రారంభమైందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ప్రాజెక్టును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఎక్కువ భాగం ప్యాకేజీలు ఏప్రిల్ 2026 నాటికి, మిగిలినవి మే 2026 నాటికి పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీఈపీడీసీఎల్ ఇంజినీర్ల సామర్థ్యం, ఈపీసీ భాగస్వాముల సమన్వయంతో ఈ ప్రాజెక్టు విజయవంతమై, దేశవ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సౌర విద్యుత్ సాధికారతకు జాతీయ మోడల్‌గా నిలుస్తుందని సిఎండీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాశ్, టి. వనజ, ఎస్. హరిబాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎల్. దైవ ప్రసాద్, బి. అశోక్ కుమార్, 11 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఉన్నతాధికారులు మరియు ఈపీసీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైల్వే రంగానికి చరిత్రాత్మక నిధులు

- రూ.10,134 కోట్లతో అభివృద్ధికి నిధులు
- రూ.92,649 కోట్ల ప్రాజెక్టులు పరుగులు
- 73 స్టేషన్లకు ఆధునిక రూపురేఖలు
- రెండు గంటల 50 నిముషాల్లో హైదరాబాద్ నుండి చెన్నైకు బులెట్ ట్రైన్
- వాణిజ్యానికి కొత్త అవకాశాలు
- మీడియా సమావేశంలో రైల్వే డిఆర్ఎం లలిత్ బ్రో

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే రంగంలో ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో నిధులు కేటాయించబడ్డాయి. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రైల్వే డిఆర్ఎంలలిత్ బొహ్రా వివరాలు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పది వేల ఒక వంద ముప్పై నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం విశేషంగా మారింది. ఈ కేటాయింపుతో రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం తొంభై రెండు వేల ఆరు వందల నలభై తొమ్మిది కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. కొత్త రైల్వే మార్గాలు, ఉన్న మార్గాల విస్తరణ, ద్విగుణీకరణ, విద్యుదీకరణ వంటి పనులతో పాటు స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి ఫలాలను పొందనున్నాయి. ఏపీ వైపు వెళ్లే హైదరాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ రాష్ట్ర భవిష్యత్తును మార్చే కీలక అంశంగా నిలవనుంది. ఈ ప్రాజెక్ట్ అమలులోకి వస్తే రెండు మహానగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండు గంటల యాభై ఐదు నిమిషాలకు తగ్గనుంది. దీంతో వ్యాపార రంగం, పారిశ్రామిక కార్యకలాపాలు, పర్యాటక రంగం వేగంగా విస్తరించే అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని రైల్వే మార్గాలన్నీ వంద శాతం విద్యుదీకరణ పూర్తిచేయడం మరో ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీని వల్ల ఇంధన వ్యయం తగ్గడమే కాకుండా పర్యావరణానికి అనుకూలమైన రవాణా వ్యవస్థ బలపడనుంది. విద్యుదీకరణతో రైళ్ల వేగం, భద్రత మరింత మెరుగవుతాయని రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని డెబ్బై మూడు రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి కార్యక్రమంలో చేర్చారు. ఆధునిక వసతులు, మెరుగైన వేచిచూడు ప్రదేశాలు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లతో స్టేషన్ల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులకు సౌకర్యవంతమైన అనుభూతి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కోల్‌కతా నుంచి చెన్నై వరకు సాగనున్న ఆర్థిక సరుకు రవాణా మార్గం ఆంధ్రప్రదేశ్ గుండా వెళ్లనుండటం రాష్ట్రానికి మరో పెద్ద వరంగా మారింది. నాలుగు లైన్లతో అభివృద్ధి చేయనున్న ఈ మార్గం ద్వారా సరుకు రవాణా సామర్థ్యం పెరిగి, రాష్ట్రంలోని పరిశ్రమలకు కొత్త ఊపునిచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలతో అనుసంధానం మరింత బలపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారం, సహకారంతో భవిష్యత్తులో మరిన్ని రైల్వే ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయని అధికారులు తెలిపారు. కేంద్రం--రాష్ట్రం సమన్వయంతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌ను రైల్వే మౌలిక సదుపాయాల్లో దేశంలోనే ముందంజలో నిలిపే దిశగా తీసుకెళ్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



### ఒడిశాలో రికార్డు స్థాయిలో మౌలిక సదుపాయాలు

బడ్జెట్ కేటాయింపులలో గణనీయమైన పెరుగుదల మరియు రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల వేగవంతమైన అమలు కారణంగా ఒడిశా రైల్వే మౌలిక సదుపాయాలలో చారిత్రాత్మక నిలిచింది. వార్షిక సగటు రైల్వే బడ్జెట్ కేటాయింపు 2009--14 కాలంలో రూ.838 కోట్ల నుండి 2026--27లో రూ.10,928 కోట్లకు గణనీయంగా పెరిగింది, ఇది 13 రెట్లు పెరుగుదలను సూచిస్తుంది మరియు ఒడిశాలో రైల్వే అభివృద్ధికి ఉన్న బలమైన నిబద్ధత ఉన్నట్లు చెప్పారు. ఈ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.90,659 కోట్ల విలువైన రైల్వే పనులు వేగవంతం గా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులలో కొత్త రైలు మార్గాల నిర్మాణం, స్టేషన్ల పునరాభివృద్ధి మరియు భద్రతా పెంపుదల కార్యక్రమాలు ఉన్నాయి, ఇవి ఒడిశా అంతటా రైలు నెట్‌వర్క్ యొక్క సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారిస్తాయి.

### అమృత్ స్టేషన్ పథకం: ప్రయాణీకుల సౌకర్యాలు

అమృత్ స్టేషన్ పథకం కింద, ఒడిశాలోని 59 రైల్వే స్టేషన్లను రూ.2,439 కోట్ల మొత్తం పెట్టుబడితో సమగ్ర పునరాభివృద్ధి కోసం గుర్తించారు. కటక్ 2వ ప్రవేశ ద్వారం, బారిపద, బర్హాలి, బిమ్లగఢ్, పర్లాఖేముండి మరియు తాల్చేర్ అనే ఆరు స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి, ఇవి ప్రయాణీకుల సౌకర్యాలను మరియు స్టేషన్ మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచాము.



### ప్రీమియం రైలు సేవల ద్వారా మెరుగైన కనెక్టివిటీ

ప్రీమియం రైలు సేవల విస్తరణతో రాష్ట్రంలో రైలు కనెక్టివిటీ మరింత బలోపేతం అయింది. ప్రస్తుతం, 6 జతల వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మరియు 6 జతల అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి, ఇవి కీలక మార్గాలలో ప్రయాణికులకు వేగవంతమైన, మరింత సౌకర్యవంతమైన మరియు సమర్థవంతమైన ప్రయాణ ఎంపికలను అందిస్తున్నాయి.

### వేగవంతమైన నెట్‌వర్క్ విస్తరణ మరియు పూర్తి విద్యుదీకరణ

2014 నుండి ఒడిశా రైలు నెట్‌వర్క్ విస్తరణలో అద్భుతమైన పురోగతిని సాధించింది. సుమారు 2,200 కిలోమీటర్ల కొత్త రైలు మార్గాలు నిర్మించబడ్డాయి, ఇది మలేషియా మొత్తం రైల్వే నెట్‌వర్క్ కంటే ఎక్కువ. రాష్ట్రం వంద శాతం రైల్వే విద్యుదీకరణను సాధించింది, 2014 నుండి 1,559 కి.మీ రైలు మార్గాలను విద్యుదీకరించారు. మొత్తం 632 ఫ్లైఓవర్లు మరియు అండర్‌పాస్‌లు నిర్మించబడ్డాయి, భద్రతను మెరుగుపరిచాయి. మరియు రోడ్డు-రైలు ట్రాఫిక్ కదలికను సులభతరం చేశాము .

### భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం

భద్రతను మరింత పెంచడానికి, అధునాతన రైలు రక్షణ వ్యవస్థ కవచ్‌కు సంబంధించిన పనులు 772 రూట్ కిలోమీటర్లలో పురోగతిలో ఉన్నాయి, మొత్తం 2,922 రూట్ కిలోమీటర్లు మంజూరైంది, ఇది రాష్ట్రంలో రైల్వే భద్రతా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందన్నారు.

### డిఆర్ఎం లలిత్ బొహ్రా నేతృత్వంలో దూసుకుపోతున్న రైల్వే అభివృద్ధి..!

రైల్వే అభివృద్ధి వేగంగా ముందుకు సాగడంలో డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బ్రో కీలక పాత్ర పోషిస్తున్నారు. మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా ఆయన నేతృత్వంలో పలు ప్రాజెక్టులు నిర్దిష్ట గడువుల్లో పూర్తి అయ్యే దిశగా చర్యలు చేపడుతున్నారు. రైల్వే మార్గాల విద్యుదీకరణ, స్టేషన్ల పునరాభివృద్ధి, భద్రతా చర్యల పటిష్టత, సేవల నాణ్యత పెంపు వంటి అంశాలపై డిఆర్ఎం లలిత్ బ్రో ప్రత్యేక దృష్టి పెట్టారు. క్షేత్రస్థాయి తనిఖీలు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికుల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న లలిత్ బ్రో, ప్రజలకు అనుకూలమైన రైల్వే వ్యవస్థ నిర్మాణానికి కృషి చేస్తున్నారని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. ఆయన సమర్థవంతమైన పాలనతో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం పుంజుకుంటున్నాయని అభిప్రాయపడ్డాయి. ఇటీవలే అర్జున్ రోబిట్ తో నిఘా, ప్రయాణికులు అవసరాలు ఉపయోగపడే ఉండేలా విశాఖ లో మొట్టమొదటి సరిగా అర్జున్ రోబిట్ ను ప్రవేసిపెట్టిన ఘనత డిఆర్ఎం లలిత్ బొహ్రా కి దక్కిందనే చెప్పాలి.




## టిడ్కో గృహాల రోడ్డుకు మోక్షం

● రూ.కోటి 70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ● మార్చి నెలాఖరుకి పూర్తి ● శరవేగంగా రోడ్డు నిర్మాణం ● హర్షం వ్యక్తం చేస్తున్న గృహ యాజమానులు



**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ శివారు ఏర్పాటు చేసిన టిడ్కో గృహా సముదాయాల రోడ్డు సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కేబీ రోడ్డు నుంచి డిట్కో గృహ సముదాయాల వరకు టిడ్కో నిధులు ఒక కోటి 70 లక్షల రూపాయలతో సుమారు 1.060 కిలోమీటర్ల మేర 40 ఫీట్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా చేపడుతున్నారు. ఏడు మీటర్లు సీసీ రోడ్డు వేసి ఇరువైపులా ఐదు మీటర్లు వ్యాసార్థం గల అప్రోచ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కాంట్రాక్టర్ సోమేశ్వర్రావు తెలిపారు. టిడ్కో ఇళ్లల్లో ఇప్పటికే చాలా కుటుంబాలు నివసిస్తున్నారు. టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఆలస్యం కారణంగా పలువురు నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. వాటిని కూడా ప్రభుత్వ అధికారులు గుర్తించి వేసవి రాకమునుపే తాగునీటి ఎద్దడిని నివారించాలని, రోడ్డు నిర్మాణం పట్ల గృహ యాజమానులు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి

**– అరబుపాలెం సర్పంచ్ విరాళం**



**మునగపాక, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ కోరారు. సోమవారం మునగపాక మండలంలో అరబుపాలెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు,లక్ష్మి దంపతులు రూ. 50వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ.సిరసపల్లి ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, బొడ్డేడ శరత్,ఆడారి వర్మ,బొడ్డేడ రామునాయుడు,ఆడారి గోపీ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మలాడలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**మునగపాక, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలం లో ఉమ్మలాడ శారద బ్రిడ్జి నదిలో సుమారు 40 నుంచి 50 సంవత్సరాలు వయసు కలిగిన ఒక గుర్తుతెలియని మగ మృతదేహం ఉన్నట్లు గుర్తించి, దీనిపై ఉమ్మలాడ వీఆర్వో సముద్రం ఇచ్చిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ. ఎవరికైనా పైన ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిని గుర్తుపట్టినట్లయితే ఈ దిగువ ఫోన్ నెంబర్లకు 9440796087, 9492534674 తెలియజేయవలసిందిగా తెలిపారు

## ఘనంగా ముగిసిన దేవితల్లి తీర్థ మహోత్సవాలు

● ఆఖరి రోజు అంబరాన్నంటిన సంబరాలు ● ఉత్సాహభరితంగా ఎడ్ల పరుగు ప్రదర్శన ● విజేతలకు ఎమ్మెల్యే బండారు చేతుల మీద బహుమతులు అందజేత ● అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు





**దేవరాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమా మహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు సోమవారం తో ఘనంగా ముగిశాయి. భీస్మా ఏకాదశి పరిష్కరించుకొని జనవరి 29న ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు రసత్తరంగా జరిగాయి. ఆఖరి రోజు జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ చేసిన ఆలయ అర్చకులు జయంతి ప్రకాష్ శర్మ పూజలు నిర్వహిస్తున్నారు. ముగింపు రోజు సోమవారం రాత్రి గ్రామ పురవీధుల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, పూడి సత్యారావు, లెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారును ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి రోజు ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు తరలి రావడంతో దేవరాపల్లి కిటకిటలాడింది.

## సార్ మా పంచాయతీ కార్యాలయం కనబడడం లేదు..

⇨ పంచాయతీరాజ్ మంత్రివర్యులుకి అప్పారాయుడుపాలెం గ్రామస్తులు ⇨ ఆచూకీ తెలియపరచవలసిందిగా కోరుకుంటున్నాం ⇨ అనకాపల్లి జిల్లా డిపిఓ, రాంబిల్లి ఎం.పి.డి.ఓ. పై చర్యలు తీసుకోవాలి ⇨ మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ జనవాణిలోని డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు ⇨ నానేపల్లి సన్యాసిరావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం పంచాయతీ ప్రభుత్వ రికార్డుల్లో తప్ప భౌతికంగా కనిపించడం లేదు అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారికి సోమవారం ఉదయం మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ జనవాణిలోని ఈ విషయం పై అనకాపల్లి జిల్లా డిపిఓ, అలాగే రాంబిల్లి మండలం ఎంపీడీవో పైన అప్పారాయుడుపాలెం గ్రామస్తులు తరుపున నానేపల్లి సన్యాసిరావు ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నానేపల్లి సన్యాసిరావు మాట్లాడుతూ 2020లో మా అప్పారాయుడుపాలెం మరియు భోగాపురం రెండు గ్రామలు అధికారికంగా అప్పారాయుడుపాలెం పంచాయతీగా ఏర్పడినప్పటికీ అప్పారాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాథమిక స్థాపన, నిర్వహణ, గ్రామ పంచాయతీ కార్యాలయం లేదు, పంచాయతీ కార్యదర్శి నియామకం లేదు, కనీసం పంచాయతీ కార్యాలయం పేరుతో బోర్డు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 13-01-2020 తేదీన ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ జీవో నెంబర్ 186/2020 కూడా జారీ చేసిందని అన్నారు. 2020 సంవత్సరం నుండి అప్పారాయుడుపాలెం ప్రత్యేక పంచాయతీగా అన్ని రికార్డులలో పరిగణించబడుతోంది, ప్రత్యేక గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతా అచ్యుతాపురంలోని యూనియన్ బ్యాంక్ 04-12-2021 తెరవబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 15వ ఆర్థిక సంఘం కింద గ్రాంట్లతో సహా ఈ బ్యాంక్ ఖాతాకు జమ చేయబడ్డాయని, 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి అప్పారాయుడుపాలెం పంచాయతీ కోసం ఆడిట్-నివేదికలు తయారు చేయబడ్డాయని అన్నారు. పైన చెప్పిన ఈ అధికారిక చర్యలు కాగితంపై ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని అన్నారు. పంచాయతీ ఏర్పాటు కానీ, పూర్తి స్థాయి కార్యదర్శి నియామకం చేపట్టలేదని, కనీసం పంచాయతీ పేరుతో బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అత్యంత దయనీయమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తూ అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. పంచాయతీ కార్యదర్శి నియామకంలో పంచాయతీ నేమ్ బోర్డ్ ను ఏర్పాటు చేయడంలో కూడా తీవ్రమైన పరిపాలనా నిర్లక్ష్యం వహించినందుకు గాను అనకాపల్లి జిల్లా డిపిఓ, రాంబిల్లి ఎం.పి.డి.ఓ. పై చర్యలు తీసుకోవాలని ఈ లేఖలు పేర్కొన్నారు. అన్ని విధాలుగా అప్పారాయుడుపాలెం పంచాయతీని అభివృద్ధి చేసే విధంగా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారిని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ని కోరునట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ ఓ.ఎస్.డి మాట్లాడుతూ తొందరగా అప్పారాయుడుపాలెం పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు.




## ప్రజలకు త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూడాలి

### సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపిపి లక్ష్మి



**బొబ్బిలి, ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** ప్రజలకు త్రాగునీరు కి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిపి శంభంగి లక్ష్మి వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2026 సంవత్సరమునకు సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ఎంపిపి శంభంగి లక్ష్మి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీపీ సంబంగి లక్ష్మీ చేతుల మీదుగా జండా ఊపి ప్రారంభించడమైనది. అందు నిమిత్తం ఆటో ద్వారా బొబ్బిలి రూరల్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు షెడ్యూల్ ప్రకారంగా బోర్ మెటీరియల్, బోరు మెకానికల్‌తో రిపేర్లు నిమిత్తం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అప్పారావు డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, మౌళి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,ఏపిఎం భాగ్యలక్ష్మి, సుధాకర్, మెకానిక్‌లు పాల్గొన్నారు.

## 81.90 కిలోల గంజాయి పట్టివేత





**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పూసపాటిరేగ మండలంలోని గోవిందపురం సమీపంలో ఆదివారం సాయంత్రం పట్టుకున్న రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్రమ రవాణా వాణిజ్య వ్యాపారంలో గంజాయి కలిగి ఉండడంతో నాలుగు గంటల మండలం చింతపల్లి మైలాన్ పరిశ్రమ రోడ్ లో గోవిందపురం గ్రామంలోని బాల అప్పలరాజు కొబ్బరి తోట సమీపంలో గంజాయి పట్టుబడినట్లు సిఐ రామకృష్ణ స్పష్టం చేశారు. జరిగింది మరియు అదే రోజు గంజాయి రవాణాకు సూత్రధారులైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షామిలి జిల్లాకు చెందిన అక్రమ్ (23), అదే రాష్ట్రం, హత్రాస్ జిల్లాకు చెందిన మేడ బోయిన రాహుల్ కుమార్ (36) గంజాయి అక్రమ రవాణాకు సూత్రధారులుగా పోలీసులు పేర్కొన్నారు.

వీరు ముగ్గురు లారీ మరియు కార్లలో రవాణా చేయడానికి గంజాయిని రవాణా చేస్తుండగా పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దుర్గాప్రసాద్ పట్టుకొని మధ్యవర్తులు నివేదికలో 81.90 కిలోల గంజాయిని మరియు ఒక కంటైనర్ లారీని మూడు కార్లను ఐదు సెల్ ఫోన్ లను ఎస్సై స్వాధీనం చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న మొత్తం గంజాయి విలువ సుమారు రూ. 4,10,000 లు ఉంటుందని సిఐ రామకృష్ణ తెలిపారు. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను అరెస్టు చేసి కోర్టు రిమాండ్కు తరలిస్తున్నట్లు సిఐ రామకృష్ణ స్పష్టం చేశారు.

## విన్నపాలు వినవలే..

- భూములను కాపాడుకునేందుకు రైతుల తాపత్రయం
- అధికారులను కలసిన భోగాపురం మండల రైతులు



**భోగాపురం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** అధికారులారా మా విన్నపాలు వినండి.. మా ప్రాంతాలను కాపాడండి.. మా భూములను రక్షించండి.. మా నోటికాడ కూడు లాగేయకండి.. ఇతడి భోగాపురం మండల కేంద్రంతో పాటు ముంజేరు, జగ్గయ్యపేట, నందిగాం గ్రామానికి చెందిన రైతుల గుండె పగిలే రోదనలు మిన్నంటుతున్నాయి. ఇప్పటికే గత కొద్ది దినాల నుంచి ఆయా ప్రాంతాలకు చెందిన రైతులు అధికార, ప్రతిపక్ష నేతలను కలిసి భోగాపురంలో భూముల దోబూచులాటపై క్షుణ్ణంగా వారి ముందు



విన్నవించుకున్నారు. తప్పనిసరిగా మీకు న్యాయం జరుగుతుందంటూ వారు హామీ ఇచ్చినప్పటికీ ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తమ గ్రామానికి ఏ అధికారులు వచ్చి భూముల సర్వే చేస్తారో అర్థం కావడం లేదంటూ వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు వెళ్లిన ఆయా రైతులు కలెక్టర్ ను, జెసిని కలిసి మరొక్కమారు వినతిపత్రం అందజేశారు. తమ భూములకు రక్షణ కల్పించాలంటూ వారిని మరొక్కమారు కోరారు. అనంతరం అక్కడే ఉన్న మన జాతిపిత బాపూజీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అక్కడ నుంచి వెనుదిరిగారు. కొమ్మూరు సుబోషణరావు, పడాల భానుప్రకాష్,పడాల శ్రీనివాసరావు, అడపా ప్రసాద్, ఆళ్ల వెంకటేశ్వరరావు, ఉదయ్ బాబు, సుందర హరీష్, గుండపు నానాజీ, రౌతు వాసు, పల్ల రాంబాబు, మాతా నవీన్, అడ్డగర్ల వెంకటరావు, అడ్డగర్ల రమేష్, గుండు వినోద్, కోలా జోగారావు, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## గరివిడి–గర్భాం రహదారి పనులకు శంకుస్థాపన



**చీపురుపల్లి ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** గరివిడి మండల కేంద్రం నుంచి గర్భాం వరకు రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు సోమవారం శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బిటి రోడ్ల సౌకర్యం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ రహదారి పనుల ద్వారా స్థానిక ప్రజలకు, వాహనదారులకు రవాణా ఇబ్బందులు తొలగిపోనున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తులరాజు, తాడ్డి సన్యాసి నాయుడు, సారేపాక సురేష్, పైల బలరాం, జనసేన నాయకులు వి శ్రీనివాసరావు, బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివ ప్రసాద్, పెద్ద ఎత్తున పాల్గొన్న ఎన్డీయే కూటమి శ్రేణులు మరియు గ్రామస్తులు, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సచివాలయ కార్యదర్శులు అఘాయిత్యాలకు పాల్పడవద్దు

### డియు సేవ అధ్యక్షుడు బూసాల శ్రీను విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 2: మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల కార్యదర్శుల అనేక ఒత్తిడులకు గురై అకాల మరణం చెందుతున్నారని డిస్ట్రిక్ట్ అర్బన్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( డియు సేవ) అధ్యక్షుడు బూసాల శ్రీను అన్నారు. సచివాలయాల్లో పని ఒత్తిడి వల్ల, ఇతర కారణాల వల్ల బలవంతంగా మరణించిన కార్యదర్శుల ఆత్మకు శాంతి కలగాలని సోమవారం సాయంత్రం ఎన్జీవో హోంలో సమావేశం నిర్వహించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ భవిష్యత్ లో కార్యదర్శులు బలంగా మరణించ కూడదని అసోసియేషన్ తరపున పిలుపునిచ్చారు. ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్నా అసోసియేషన్ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డియు సేవ కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు కమలాకర్, రమాదేవి, కోశాధికారి సుజాత, సహాయ కోశాధికారి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# భీమిలి పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

- తగరపువలస లో ఆకస్మిక తనిఖీలు
- బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి నుండి

27 మద్యం సీసాలు స్వాధీనం



**భీమిలి, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లలిత్ ఆదిత్య తమ సిబ్బందితో కలిసి సిపి శంఖబ్రత బాగ్చి మరియు భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమలరావు ఆదేశాల మేరకు తగరపువలస ప్రాంతంలో కార్డాన్ మరియు సెర్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ సెర్చ్ లో



భాగంగా తమ సిబ్బందితో కలిసి ఉదయం 5:30 గంటల నుండి చిట్టివలస, తగరపువలస ప్రాంతంలో సరైన పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చిట్టివలస జ్యూట్ మిల్లు మైదానం వెనుక ప్రాంతంలో ఉన్నటువంటి ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేస్తున్న సమయంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తి వద్ద నుండి 27 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ లలిత్ ఆదిత్య తెలిపారు. అనంతరం స్వాధీనం చేసుకున్న 6 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు చూపించడంతో, ఆ ద్విచక్ర వాహనాలను విడిచిపెట్టినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ సెర్చ్ లో తనతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్సై లలిత్ ఆదిత్య తెలిపారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి



**పద్మనాభం, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం భూ సమస్యలను పరిష్కరించాలి అంటూ రూపాగులు రవికుమార్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్కు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగినది., సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విశాఖ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎం పరశు రామరాజు ఆధ్వర్యంలో పద్మనాభంలోని భూమి సమస్యల మీద, మరియు నకిలీ పత్రములు , పట్టాదారు పాసుపుస్తకాలు, సృష్టించి అధికారుల్ని మోసం చేస్తున్న భూ కబ్జా, భూమాఫియా, రౌడీలపై , తగు చర్యలు తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి పత్రం పద్మనాభం తాసిల్దార్ కాకర ఆనందరావు కి, విశాఖపట్నం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, మహారాణి పేట మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర రావు, పొలిమేర శ్రీనివాస్, పూర్ణ మార్కెట్ గోవింద్, మరగడ గౌరీ రెడ్డి, మొదలు వారు పాల్గొన్నారు

# ఎట్టకేలకు మత్స్యకారులకు విముక్తి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** బంగ్లాదేశ్ నౌకాదళం చెరలో చిక్కుకున్న తొమ్మిది మంది విజయనగరం జిల్లా మత్స్యకారుల వ్యవహారం సుఖాంతమైంది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తమ శాఖా పరంగా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా మత్స్యకారులు సోమవారం క్షేమంగా విశాఖ తీరానికి చేరుకున్నారు. అధికారులు వారికి స్వాగతం పలికారు. మూడు నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో వారి కుటుంబాల సంబరాలు మిన్నంటాయి. వారంతా సోమవారం క్షేమంగా నివాసాలకు చేరుకున్నారు. గత అక్టోబర్లో మత్స్యకారులు పొరుగు దేశంలో బందీలుగా చిక్కుకుపోయారన్న వార్త తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ప్రతి దశలోనూ వ్యక్తిగత పర్యవేక్షణ చేశారు. మత్స్యశాఖ మంత్రిగా అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, పడవ రిజిస్ట్రేషన్ వివరాలు, మత్స్యకారుల చిరునామాలను సేకరించి కేంద్ర విదేశాంగ శాఖకు నివేదించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు వద్దకు స్వయంగా సమస్యను వివరించారు మత్స్యకారుల దీనస్థితిని వివరించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు నెలల కాలంలో విడుదల కావడంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషి అభినందనీయమని మత్స్యకారులు మత సంతోషాన్ని పంచుకున్నారు. భారత కోస్ట్‌గార్డ్, బంగ్లాదేశ్ అధికారులతో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిరంతరం టచ్‌లో ఉండేలా చూస్తూ, విడుదల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి విడుదలైన మత్స్యకారులు సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. తమను సురక్షితంగా రప్పించడంలో అహర్నిశలు కృషి చేసిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి



మత్స్యకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా అచ్చెన్నాయుడు మాకు పెద్ద దిక్కుగా నిలబడ్డారు.. ఆయన చొరవ వల్లే ఈ రోజు మా వారు కళ్లముందు ఉన్నారని... మత్స్యకార మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు.

### మత్స్యకారుల శ్రేయస్సే లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మత్స్యశాఖ మంత్రిగా మా మత్స్యకారుల క్షేమమే మాకు ప్రథమ ప్రాధాన్యం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ సాయంతో వారిని రప్పించగలిగాం. ఆపదలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# చదువుతోపాటు క్రీడలు ఎంతగానో అవసరం

– నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి




**ఆరిలోవ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** రల్లా బెల్లా ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నంలో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంది. రల్లా బెల్లా ఇంటర్నేషనల్ స్కూల్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది ఉత్సాహభరిత పాల్గొనడంతో ఘనంగా నిర్వహించింది. పాఠశాల ప్రాంగణం శక్తి, ఉత్సాహం, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి అయిన డా. శంఖ బ్రత బాగ్చి, ఐపీఎస్, పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావం గురించి ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపొందింపుకు బాధ్యతాయుత పౌరుల రూపకల్పనకు ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ సుభదార్సిని దలాయ్ అతిథులను స్వాగతిస్తూ, సమగ్ర విద్యకు పాఠశాల నిబద్ధతను వివరించారు. ఈ కార్యక్రమానికి మరింత విశిష్టత చేకూర్చుతూ గౌరవ అతిథి డా. సిబాసంకర్ దలాయ్ చిన్న వయస్సు నుంచే శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.తల్లిదండ్రులు--విద్యార్థుల కలయికతో నిర్వహించిన పోటీలు కుటుంబస్ఫూర్తిని పెంపొందించాయి. విజేతలను సత్కరించడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలో రల్లా బెల్లా ఇంటర్నేషనల్ స్కూల్ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు.

# షార్ట్ ఫిల్మ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ..



**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

వరల్డ్ కన్జ్యూమర్ డే ని పురస్కరించుకునివినియోగదారుల హక్కుల అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న షార్ట్ ఫిల్మ్ ,రీల్స్ పోటీల పోస్టర్ ను సినీ నటులు సుమన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో నకిలీ వస్తువులు, తప్పుడు ప్రకటనలు, సేవాలోపాల వల్ల వినియోగదారులు నిత్యం మోసపోతున్నారని అన్నారు. ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధర వసూలు చేయడం, డ్యామేజ్ వస్తువులకు రిటర్న్ లేకపోవడం, క్రెడిట్ కార్డు మోసాలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని ఎం సెల్ఫీ ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ వరల్డ్ కన్జ్యూమర్ డే పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 10వ తేదీలోపు తమ ఎంట్రీలను Thecrcbharat@gmail.com అనే మెయిల్ కి పంపించాలన్నారు. ఈ పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని చెప్పారు. ఈ పోటీలకు ఒక్క నిమిషం నిడివి గల రీల్స్ ను, పదినిమిషాల నిడివిలో గల షార్ట్ ఫిల్మ్ లను పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ పోటీల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు అయిన జీవన్ 9246640449, శరత్ 81214 65689, నర్సింగ్ 8897738570 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ సెక్రెటరీ లు శంకర్, సాగర్ లు, నేషనల్ స్పోక్స్ పెర్సన్ అవినాష్, నేషనల్ సెక్రెటరీ చంద్రశేఖర్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ బాబీ, షార్ట్ ఫిలిం పోటీల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సత్యాడ నరసింగరావు,ఎడిటర్ అనిల్ గుమ్మాల పాల్గొన్నారు.

# అందుబాటులో లేని వైద్యులు..



**– ప్రైవేట్ క్లినిక్ కి ప్రాధాన్యతలు – ప్రతి వైద్యం జిల్లా ఆసుపత్రికి రిఫర్ – బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ డైరెక్టర్ జర్జాన రాంజీ**

**టెక్కలి, జనవరి 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ టెక్కలి జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఉన్న వైద్యులు అందుబాటులో లేకుండా ప్రైవేట్ క్లినిక్లకే ప్రార్ధన్యత చూపుతున్నారని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ కలెక్టర్ కి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ లో పాల్గొన్న కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పరిస్థితుల పై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ తో మాట్లాడుతూ టెక్కలిలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చుట్టుపక్కల నుండి వివిధ మండలాల,గ్రామాల ప్రజలు అనేకమంది వివిధ సమస్యలపై చికిత్స కోసం వస్తు వెళుతుంటారని, అయితే.. ఆసుపత్రికి వచ్చిన రోగుల సమస్యల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ మధ్య ప్రజలతో పాటు వివిధ పత్రికలలో వచ్చిన కథనాలు ఆధారాలని తెలిపారు. ఎంతో దూరం నుండి ఆరోగ్య సమస్యలపై వస్తున్న ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స సరిగ్గా అందకపోవడంతో నిరాశతో ప్రైవేట్ క్లినిక్ లకు పరుగులు తీసే పరిస్థితి నెలకొంటుందని, వైద్య సదుపాయాలు కూడా సరైన సమయానికి అందగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు ఉంటే వైద్యం అని, లేకపోతే రీఫర్.. అన్న మాటే ఎక్కువగా వినిపిస్తుందని, అందుకే రోగుల సంఖ్య తక్కువగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాలంటే ఎంతో భయాందోళన చెందుతున్నారని, టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ వైద్యుల నిర్లక్ష్యం వలన ఇటీవల నందిగాం మండలానికి సంబంధించిన శిశువు పసి ప్రాణం ప్రాణవాయువులో కలిసిపోయిందని కుటుంబ సభ్యులు మరియు తల్లి కన్నీరు పెట్టి పరిస్థితి ప్రభుత్వ ఆసుపత్రిలో కనిపిస్తుందని, కంటి సమస్యలు, గుండె సమస్యలు, ఇలా వివిధ రకాలైన సమస్యలతో రోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం, రాత్రి సమయాలలో వైద్యుల అందుబాటులో లేకపోవడంతో రోగులు ఎవరికి చెప్పాలో... ఏం చేయాలో.. అర్థం కాక ప్రైవేట్ క్లినిక్ కి పరుగులు తీసే పరిస్థితి వైద్యులే తీసుకువస్తున్నారని అన్నారు. ఇలా పేద ప్రజలు పడుతున్న ఎన్నో సమస్యలపై ఆసుపత్రి పనితీరుపై వివరించారు. అందుబాటులో లేని వైద్యులు, ప్రైవేట్ క్లినిక్కుల్లో ఉన్న వైద్యులపై తప్పనిసరిగా తగు చర్యలు తీసుకోవాలని, వైద్యులు తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సమయానికి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీనారాయణ, యువ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన కామేశ్వర్ రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ జన్నీ పరమేశ్వరరావు, స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు,మండల ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, తమ్మినేని ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

**– టెక్కలిలో గ్రీవెన్స్ నిర్వహణ – స్వయంగా అర్జీలు స్వీకరించిన కలెక్టర్ – మొత్తంగా 182 వినతుల నమోదు**



**టెక్కలి, జనవరి 2, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్కరించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలో రెండు చోట్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసారి కలెక్టర్ స్వయంగా టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ పేరిట నిర్వహించిన గ్రీవెన్స్‌లో పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. వినూత్నంగా క్షేత్రస్థాయి అధికారులతో కలిసి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ విభాగాల సమన్వయంతో వినతులు స్వీకరించారు. డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య డి ఎస్ ఓ సూర్య ప్రకాశ్ లు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను నమోదు చేసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రెండు చోట్ల కలిపి మొత్తం 182 అర్జీలు నమోదయ్యాయి. అత్యధికంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ విభాగంలో 51 వినతులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 31 ఫిర్యాదులు అందాయి. మిగిలిన వాటి వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీ రాజ్ 21, భూమి రికార్డులు (సర్వే) 10, హౌసింగ్ కార్పొరేషన్ 10, విద్యుత్ శాఖ 7, టిడ్కో 7, వ్యవసాయం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చెరి 5 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని తమ విభాగానికి సంబంధించిన సమస్యలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సాధ్యమైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్ హెచ్చరిక టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో ఆశతో, సుదూర ప్రాంతాల నుండి గ్రీవెన్స్‌కు వస్తారని, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. అర్జీ ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లకు సంబంధించిన వినతులను క్షేత్రస్థాయిలో విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. నాణ్యమైన పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఆర్డీవో కృష్ణమూర్తి, వినతుల కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయగా డివిజన్ లో 8 మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలాలకు మెరుగైన రహదారులు నిర్మాణం

**– పంట కాలువల ఆధునికీకరణ ..! – చెక్ డ్యాముల నిర్మాణం.. నూతన కాలువల ప్రతిపాదన..!! – వ్యవసాయ భూములకు సకాలంలో నీరందించేందుకు చర్యలు..! – కిష్టపేట గ్రామ రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** వ్యవసాయ భూములకు వెళ్లేందుకు మెరుగైన రహదారులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టపేట గ్రామ రైతుల పంట పొలాల్లో రైతులతో కలిసి ఎమ్మెల్యే శంకర్ పర్యటించారు. వ్యవసాయ పంటలను కల్లాలకు తీసుకొచ్చేందుకు మెరుగైన రహదారులు నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నారు, పంట కాలువల ఆధునికీకరణ చేసి చివరి భూములకు నిరంధించే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నారు, నూతన కాలువల ప్రతిపాదన, తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు రైతులతో చర్చించారు. గ్రామ రైతులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం

### మంత్రి అచ్చేనాయుడ్ని కలసిన కొత్తూరు నేతలు



**కొత్తూరు, జనవరి 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని ఆయన క్యాంపు కార్యాలయం లో మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసి వర ప్రసాదరావు, కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు జిపి యల్ శ్రీరామ దూతం, సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి అచ్చెన్నాయుడు ని కొత్తూరు నేతలు దుస్సాలువతో కప్పి సన్మానించారు. స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రిని కలసిన వారిలో కొత్తూరు మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు తంగి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్న కూటమి నేతలు

**– మీడియా సమావేశం లో వైసీపీ నేతలు ధ్వజం**



**కొత్తూరు, జనవరి 2, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డు ప్రసాదం విషయం లో కూటమి నేతలు భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని మీడియా సమావేశం లో వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , దీప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఆడుతున్న నాటకం సిట్ తుది నివేదిక తో ముగిసిందని , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తోందని వారు అన్నారు. రాజకీయ లబ్ది కోసం భక్తులు మనోభావాలతో ఆడుకొన్న కూటమి నేతలు అసలు రంగు బయట పడిందని, అంబటి రాంబాబు పోరాటమే నిజమైందని వారన్నారు. కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ తన ఛార్జి షీట్ లో జంతువులు కొవ్వుఅని ఎక్కడ ప్రస్థావించలేదని కేవలం కృత్రిమ నూనెల కల్తీ జరిగిందని పేర్కొనడం ద్వారా వైయస్ జగన్మోహనరెడ్డి హయం లో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పచ్చి అబద్దాలని నిరూపితమైనవని వైసీపీ నేతలు అన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పై జరిగిన దాడి పిరికి పంద చర్యని వారు ఆరోపించారు. నిజం మాట్లాడిన గొంతు పై జరిగిన దాడి అని వారన్నారు. భక్తులు మనోభావాలు దెబ్బ తీసే విధంగా లడ్డు లో జంతువులు కొవ్వు కలిపారన్న అసత్య ప్రచారం చేసిన నేతలు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా సమావేశం కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎంపిపి ప్రతినిధి సవర రమేష్, మండల కార్యదర్శి తీర్లంగి కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు యార్లంకి ధర్మారావు, సొంట్యాన తమ్మినాయుడు,మురపాక శంకరరావు ఉపసర్పంచ్ చింతాడ వెంకట చిన సత్యం తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి ఎంసిఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్-3పై శిక్షణ తరగతులు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలకు లక్షాధికారులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్ట డం జరుగుతుందని ఇందులో భాగముగా ఎంసిఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3పై వెలుగు కార్యాలయం లో నాలుగు రోజులు వివోఏలు వివో ఓబిలకు శిక్షణ తరగతులను నిర్వ హించడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణ కార్య క్రమంలో భాగంగా డ్వాక్రా మహిళల కు ఆధునిక సాంకేతికతను అందిం చి రుణాల నిర్వహణ ఆర్థిక అవగా హన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యం గా వివోఏలు, వివో ఓబిలు, ఎంఎస్ఓబిలకు ఈశిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

## – పీజీఆర్ఎస్ కు 143 వినతులు – జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, ఫిబ్రవరి 02 : మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత భాగస్వామ్యమై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.

జిల్లావ్యాప్తంగా 143 దరఖాస్తులు అందగా రెవిన్యూ దరఖాస్తులు 91, సాధారణ దరఖాస్తులు 52 ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం అర్జీల సమస్యలను పరిష్కరించడమే ముఖ్యం కాదని, ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ పోర్టల్లో నమోదైన ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, గడువు ముగియక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు మరియు సంక్షేమ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని, ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫిర్యాదులను తిరస్కరించాల్సి వస్తే, దానికి సరైన కారణాలను తెలియ జేస్తూ ఫిర్యాదుదారునికి లిఖిత పూర్వక సమాచారం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీజీఆర్ఎస్ అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

ఈరోజు వచ్చిన కొన్ని అర్జీల వివరాలు వీరఘట్టం మండలం కూరాకుల వీధిలో 3-ఎ అంగన్వాడి కేంద్రం పరిధిలో అంగన్వాడి సహాయకురాలుగా పనిచేస్తున్న ఎ.ప్రమీల కుమారి భాద్యతలు స్వీకరించిన దగ్గర నుండి సరైన సమయపాలన పాటించడం లేదని మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని పాలు, గుడ్లు సరిగ్గా ఇవ్వడంలేదని వారిపై తగు చర్యలు తీసుకోవాలని 3-ఎ పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణీలు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు దరఖాస్తు అందజేశారు. కురుపాం మండలం కురుపాం గ్రామానికి చెందిన ఎం. చిరంజీవి ఇతరులు గ్రీన్ అంబాసిడర్లుగా 11 నెలలు విధులు నిర్వహించామని నేటికీ జీతాలు అందలేదని ఇప్పించమని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.పార్వతీపురం మండలం చందలింగి గ్రామానికి చెందిన హెచ్.చంటి డిగ్రీ బి.ఎ, కంప్యూటర్ కోర్స్ పూర్తి చేసి ఉన్నానని తనకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధికారులు, పిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలపై శక్తి టీం అవగాహన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం లో గవర్నమెంట్ హైస్కూల్ హటుకో కాలనీ, వివేకా నంద స్కూల్ పాలకొండ, విద్యార్థులకు నైతిక విలువలు మరియు నీతుల పై అవగాహన కార్య క్రమం నిర్వ హించ బడింది. మంచి విలువలు, నిజా యితీ, క్రమశిక్షణ, ఇతరుల పట్ల గౌరవం, నైతిక ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు మంచి వ్యక్తి త్వాన్ని అభివృద్ధి చేసుకుని, సరైన నిర్ణయాలు తీసుకుంటూ, నైతిక సూత్రా లను అనుసరించి బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని, మాదక ద్రవ్యలు దుష్ప్రభావాలు తెలిపి, వాటికి దూరంగా ఉండాలని, అమ్మాయిలు పట్ల గౌరవంగా మెలగాలని, తెలియజేసారు, ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులైన మహిళ ఏఎస్ఐ జి. ఝాన్సీ భాయ్, మహిళా హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్. ప్రకృతాంబ, కానిస్టేబుల్స్ రాము, త్రినాథ్, మహిళా కానిస్టేబుల్ బి.శోభారాణితో పాటు స్కూల్ హెడ్ మాస్టారు పారినాయుడు పాల్గొన్నారు.

## ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. పార్వతీపురం మున్సిపాలిటీలో గల 30 వార్డుల నుంచి పలు సమస్యలపై ప్రజలు వినతులు అందించారు. ప్రధానంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, గృహ రుణాలు మంజూరు చేయాలని, కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి పైపులు వేయించాలని ప్రజల కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఇచ్చే ప్రతి వినతిని పరిశీలించడం జరుగుతుందని, సమస్యను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

30 వార్డుల్లో ఇప్పటికే 100 పనులకు శంకుస్థాపన చేయడానికి శ్రీకారం చుట్టామని, దశలవారీగా మున్సిపాలిటీలో అన్ని సమస్యలు పరిష్కరించడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందని అన్నారు. పట్టణంలోని సమస్యల పరిష్కరించడానికి దిశ నిర్దేశం చేయడం జరిగిందని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారు ఇచ్చే దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పావని, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జన కళ్యాణ సమాఖ్య ఆధ్వర్యంలో

## వేప పిండి పంపిణీ



**పాచిపెంట, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** గిరిజన గ్రామాలలో ప్రకృతి వ్యవ సాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆజూరు గిరిజన గ్రామంలో సోమవారం జన కళ్యాణ సమాఖ్య (జె కే ఎస్) సంస్థ ఆధ్వర్యంలో 30 ఎకరాలకు సుమారు 25 మంది రైతులకు వేప పిండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు మాట్లా డుతూ గిరిజన గ్రామాలలో మొక్కజొన్న పంట వలన నష్టమే తప్ప లాభం ఉండదని కాబట్టి గిరిజన రైతులను మొక్కజొన్న పంటకు బదులుగా చిరు ధాన్యాల సాగును పెంచాలని చిరుధాన్యాలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రసాయన వ్యవసాయాన్ని చేపట్టడం వలనే తేనెటీగలు నశించి ప్రస్తుతం గిరిజన గ్రామాలలో తేనె దొరకడం లేదని, తేనెటీగలు అంతరించిపోతే ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుందని తెలిపారు. జన కళ్యాణ సమాఖ్య ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదుబిల్లి మహేష్ మాట్లాడుతూ జేకేఎస్ సంస్థ ఆధ్వర్యంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ప్రోత్సాహాన్ని అందిస్తామని నీటి వనరుల సద్వినియోగం ద్వారా స్థిరమైన ఆయకట్ట ఉండేటట్లుగా చిన్న చిన్న చెక్ డ్యాములను మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## చెల్లమ్ నాయుడువలసలో పశువైద్య శిబిరం



**సీతానగరం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** మండలంలోని చెల్లమ్ నాయుడువలస గ్రామాలలో పశు వైద్యాధికారి ఎస్ రామారావు ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే లేక దూడలు గేదెలు గొర్రెలు మేకలకు ఉచితంగా నులిపురుగు నివారణ మందులు వేయడం జరుగుతుందని. పశువులలో గర్భకోస వ్యాధులకు చికిత్స చేయబడతాయి. పశువులకు ప్రమాద బీమా పథకాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని ఈ పశు వైద్య శిబిరాలలు ప్రతి గ్రామంలో జరుగుతున్నాయి కనుక రైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు విపరమ్మ మాజీ సర్పంచ్ వి పారి నాయుడు గ్రామ పెద్దలు పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి పక్ష పార్టీల పై దాడులు చేయడం హేయమైన చర్య

## వైఎస్సార్‌సీపీ నాయకులపై కూటమి ప్రభుత్వం దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలి: మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 02 (మేజర్ న్యూస్)** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టను దిగజార్చాలి అనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో రకరకాల అల్లర్లు సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ ను అవమానిస్తూ,ముద్రించిన ఫ్లెక్సీ ని తొలగించాలని డిమాండ్ చేయడంతో, మాజీ మంత్రులు అంబటి రాంబాబు మరియు జోగి రమేష్ లపై దాడులకు తెగబడ్డారు, కేసులు పెట్టారు. శ్రీవారి లడ్డులో ఎలాంటి కల్తీ లేదని, ఈడి, సుప్రీం కోర్టు, సిబిఐలు తెలియజేసినప్పటికీ, కావాలనే శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని తెలుగుదేశం శ్రేణులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసుకు భయపడి,ప్రజలను మభ్యపెట్టే ఉద్దేశంతో శ్రీవారి లడ్డును సీఎం చంద్రబాబు బయటకు తీసుకువచ్చి హడావిడి చేస్తున్నారు. ప్రభుత్వానికి మంచి బుద్ధి రావాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని వెంకటేశ్వర దేవాలయాల్లో పూజలు జరిపించాము తప్ప, అందులో ఎలాంటి రాజకీయాలు లేవని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న టైంలో ఐదు సంవత్సరాలు అతనిని ఎన్ని దుర్భాషలాడారో, తెలుగుదేశం శ్రేణులు గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. వైసీపీ అధికారంలో ఉన్న టైంలో భక్తులు ఏ రోజు కూడా లడ్డుపై ఎలాంటి రాద్ధాంతం చేయలేదు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తున్నారు. ఏదో ఒకరోజు ప్రజలు బుద్ధి చెప్పకు మానరు రాజకీయాల కోసం దేవున్ని వాడుకోవడం నిజంగా చాలా దురదృష్టకరమైనటువంటి పరిస్థితి. స్థానిక ఎమ్మెల్యే మాటతీరి బాగోలేదు, త్వరలో అతనిపై ప్రత్యేక ప్రెస్ మీట్ పెట్టి సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్, అడ్వకేట్ ప్రసాద్, గొట్టాపు సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూడాలి

## సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపిపి చౌక్కాపు లక్ష్మణరావు



**రామభద్రపురం ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్** : ప్రజలకు త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిపి చొక్కాపు లక్ష్మానరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం రామభద్రపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2026 సంవత్సరమునకు సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ఎంపిపి చొక్కాపు లక్ష్మానరావు ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీపీ చేతుల మీదుగా జండా ఊపి ప్రారంభించడమైనది. అందు నిమిత్తం ఆటో ద్వారా మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు షెడ్యూల్ ప్రకారంగా బోర్ మెటీ రియల్, బోరు మెకానికల్ తో రిపేర్లు నిమిత్తం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ యం.రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూసీడిఇ పి.గుణస్వరవుసీనియర్ అసిస్టెంట చొక్కాపు శ్రీరాముల్నాయుడు, మెకానిక్‌లు తిరుపతి అప్పారావు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి,

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్దించాలి

## పెద భోగిల 2 సచివాలయం, నిడగళ్లు గ్రామ సచివాలయంలో వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు



**సీతానగరం ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్)** : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధించాలనీ కోరుతూ సిపిఎం పార్టీ గరవ వెంకటరమణ ఆధ్వర్యంలో సచివాలయంలో వినతిపత్రం కార్యక్రమంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ 2006 సంవత్సరంలో వామపక్ష పార్టీల ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ప్రవేశపెట్టింది. అప్పటినుండి ఇప్పటివరకు ఈ చట్టం పరిధిలో గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలు పనిచేస్తూ ఎంతో ఆసరా పొందారు. వలసలు అరికట్టడం జరిగింది 2008లో ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంక్షోభం నుండి భారతదేశం తప్పించుకోవడానికి కారణం ఉపాధి చట్టమని అనేకమంది ఆర్థికవేత్తలు తెలియజేశారు. కరోనా సమయంలో సుమారు 15 కోట్ల మంది వలస కూలీలు దిక్కు లేక గ్రామీణ ప్రాంతాలకు వస్తే వారిని ఆదుకున్నది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ఈ చట్టంలో పని హక్కు గారంటీ ఉన్నది. భూ అభివృద్ధి పనులు కల్పించి పేదల భూముల అభివృద్ధి చేయడం పంచాయతీలకు అనేక రకాలుగా ఉపయోగపడింది. అటువంటి ఉపయోగపడే చట్టాన్ని రద్దుచేసి భారతదేశ స్వాతంత్రానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ పేరు తీసివేసి గాంధీని చంపిన నాదూరామ్ గాడ్సే పేరు వచ్చే విధంగా కొత్త పథకాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆమోదించింది. ఇది కూలీలకు వ్యతిరేకంగా దేశానికి వ్యతిరేకంగా ఉన్నది 125 రోజులు పని దినాలు పెంపు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఇందులో ఎటువంటి ఉపయోగకరమైన విషయాలు లేవు అని అడిగితే నచ్చితే ఇవ్వవచ్చు లేకపోతే లేదు గ్రామసభలు ఆమోదం అవసరం లేదు గతంలో గ్రామసభల ద్వారా ప్రజలకు నచ్చిన పని చేసుకోవచ్చు. ఈ పథకంలో చెరువు పనులు చేయకూడదని,మరియు సంవత్సరంలో 60 రోజులు అసలు పని పెట్టకూడదని నిబంధన పెట్టారు. ఇవన్నీ నష్టం చేసే అంశాలే ఇప్పటివరకు ఉన్న చట్టంలో వంద రోజులు పని పూర్తిగా కూలీలకు ఎవరికి పూర్తిస్థాయిలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇవ్వలేదు కొత్త చట్టంలో 120 రోజులు పని కల్పిస్తామని అది మాయ తప్ప ఇంకోటి కాదు కాబట్టి కూలీలకు దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించి కొత్తగా తీసుకువచ్చిన విబి రాంజి పథకాన్ని రద్దుచేసి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని సచివాలయం లో సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్,రాము,కింజంగి లక్ష్మణ. నక్క త్రినాధ్, అడివి నాయుడు, జానకి,పి.చిన్నారావు పోలీసు, శంకరరావు లు పాల్గొన్నారు.



# రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

**- మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు**

**- సిమెంట్ రహదారులకు నిధులు మంజూరు**

**- త్వరలోనే పనులు ప్రారంభం జేఈ గౌరీశంకర్రావు వెల్లడి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్)** : మండలశీలోని ఆయా గ్రామాల పరిధిలోని రహదారులను తారు రోడ్లుగా నిర్మాణం చేపట్టేందుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అయ్యాయని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంక ర్రావు పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులకు రహదారుల మంజూరుకు సంబం ధించిన వివరాలను మండల ఇంజనీ రింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు తెలియజేశారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని రహదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు గురవడంతో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. దీంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల రహదారులను తారు రోడ్లుగా మార్పు చేసేందుకు కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నా రు. ప్రస్తుతం ఉద్దవోలు గ్రామము నుంచి గరుగుబిల్లి గ్రామం వరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు తారు రోడ్డు నిర్మాణము నిమిత్తం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధముగా మరుపెంట గ్రామము నుంచి సాంబన్నవలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. లఖణా పురం గ్రామం నుంచి గడబవలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి 32 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిం దని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు వెల్లడించారు. తారు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభానికి సంబంధించి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# సత్యమే గెలిచింది....నిజాయితీ నిలిచింది

**అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు**

**సిఎం చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనం..మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్** : స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ క్లీన్ చిట్ ఇవ్వడం జరిగిందని... ఈ మేరకు చంద్రబాబునాయుడు నిష్కలంకమైన రాజకీయ ప్రస్థానానికి దక్కిన గొప్ప విజయం అని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీలు పేర్కొ న్నారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలో సోమవారం స్థానిక విలేకరులతో అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీలు మాట్లాడారు. ఈకేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్ షీట్ లో పేర్కొనడం జరిగింద న్నారు. సత్యం,న్యాయం మీద నిల బడే నాయకుడు చంద్రబాబునాయు డు అని ఈతీర్పుతో మరోసారి రుజువైందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకు ఎటువంటి సంబంధం లేదని ఈడీ స్పష్టం చేయడం టిడిపి శ్రేణులకు గర్వకారణమన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్ని కక్షపూరిత కుట్రలు చేసినప్పటికి చట్టానికి గౌరవం ఇచ్చి ధైర్యంగా నిలిచిన నాయకుడు చంద్ర బాబునాయుడు అని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం యువతకు ఉపాధి కల్పించాలని ఆయన తెచ్చి న స్కిల్ డెవలప్మెంట్ ఆలోచనను జగన్ అండ్ కో రాజకీయం చేశార న్నారు. అటు ఏపీ సిఐడి తోపాటు ఈడి చంద్రబాబునాయుడు పాత్ర లేదని తేల్చడం సీఎం చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనమన్నా రు. ఎన్ని కుట్రలు చేసినా వ్యక్తిగత దూషణలకు దిగినా చివరికి గెలిచేది సత్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు),మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీలు పేర్కొన్నారు.

# చీకటిలో మండల వెలుగు ఉద్యోగాలు పంపకాలు.?




**ఒక ప్రజా ప్రతినిధి"ఇగో"తో ఓ నిరుద్యోగికి ఆశాభంగం.! ముగ్గురు నాయకులుకు మూడు ఉద్యోగాలు పంపకం!**

**అర్హత ఉన్నవారికి మొండిచేయి. సిఫార్సు కావాలని మెలిక.!**

**మెరకముడిదాం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** ఒక ప్రజా ప్రతినిధి ఆశీస్సులతో మండలం లో అధికారం లో ఉన్న నాయకులు ముగ్గురూ గుట్టు చప్పుడు కాకుండా వెలుగులో మంజూరి అయిన నాలుగు పోస్టుల్లో మూడు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలును వాటాలు వేసుకొని పంచుకున్నట్లు ఆధారాలతో సహా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేరుకు మాత్రం ముగ్గురే దరఖాస్తు చేసుకున్నట్లు వెలుగు అధికారితో కలరింగ్ ఇప్పించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. "ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్" ఐఎఫ్‌సి అనగా సమీకృత వ్యవసాయ పద్దతి ద్వారా వ్యవసాయం చేసేందుకు మండలాన్ని యూనిట్ గా తీసుకొని వెలుగు లో డిఆర్ డిఎ ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగం(యాంకరింగ్ పోస్టు) నకు అగ్రికల్చర్ బీఎస్సీ అర్హతతోనూ, వారు లేకుంటే డిప్లమా కలిగిన వారితో భర్తీ చేయుటకు ఇటీవల నోటిఫికేషన్ వెలువడింది. దీనితో పాటు సాధారణ క్వాలిఫికేషన్ తో మరో మూడు అను బంధ సిఆర్‌పి పోస్టులు మంజూరు అయ్యాయి. ఈ ఉద్యోగాలును జనవరి 30 తేదీ లోగా భర్తీ చేయాల్సి ఉండగా, గడువు లోగా మూడు సిఆర్‌పి పోస్టులను ముగ్గురు నాయకులు, ఎవరినీ దరఖాస్తు చేయనీయకుండా" పప్పు బెల్లాలు లా" చెరొకటి చొప్పున చీకటిలో పంచేసుకొన్నట్లు కొందరు నిరుద్యోగుల్లో గుస గుసలు వినిపిస్తున్నాయి. కానీ మండల యూనిట్ తో కూడిన యాంకర్ ఉద్యోగానికి సంబంధించిన పోస్టుకు ఆ నేతలు వద్ద అర్హత గల ఆడవారు లేకనో, మరే ఇతర కారణాలు వల్లనో గడువు దాటినా భర్తీ చేయలేక పోయారని తెలుస్తోంది. సాధారణంగా ఇలాంటి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు భర్తీ చేయడం అన్నది అక్కడ ఉన్న రాజకీయ నాయకులు, సిఫార్సులుతో పాటు వారి దయాదాక్ష్యన్యాలు మీద ఆధారపడి ఉంటాయన్నది జగమెరిగిన సత్యం. ఏదో గ్రామంలో అగ్రికల్చర్ బీఎస్సీ చదివిన అమ్మాయిలు ఉన్నారంటే వారిని ఎంపిక చేయడానికి పార్టీ ప్రజా ప్రతినిధుల సిఫార్సులు అడ్డొస్తున్నాయి. వారిని ప్రసన్నం చేసుకోవాలి. లేకుంటే ఔట్ సోర్సింగ్ ఉద్యోగం పొందడం కష్టం. కాగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగం నోటిఫికేషన్ వెలువడిందని తెలిసికొని "అగ్రికల్చర్ బీఎస్సీ" చదివిన ఒక అమ్మాయి మండల పార్టీలో ఒక సీనియర్ నాయకుని సలహాతో దరఖాస్తు చేయడానికి సమాయత్తం అయింది. ఇంతలో పక్క పార్టీలో ఉన్నప్పుడు, తనకు కనీస గుర్తింపు లేక, బ్యాక్ బెంచీ లో కూర్చొని అదృష్టం కొద్దీ ఎన్నికల ముందు పార్టీ మారిన మరో నాయకుడు ఆ అమ్మాయికి ఆ పోస్ట్ ఇవ్వద్దని అని అధిష్టానం వద్ద మోకాలు అడ్డువేసినట్లు తెలిసింది.

మండల యాంకర్ ఉద్యోగం కూడా తనకే కావాలని పార్టీ అధినేత వద్ద లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. దానికి బలం చేకూర్చే విధంగా ఆ మండల వెలుగు సంబంధిత అధికారి నుండి మెసేజ్ వెలువడినట్లు తెలిసింది. అర్హతగల అభ్యర్థులు ఉన్నా సరే, పార్టీ ఆశీస్సులు, అండదండలు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలనీ, పార్టీ అధినేత నుంచి ఆదేశాలు వచ్చినట్లు మాట బయటకు పొక్కింది. దీంతో అప్పటి వరకూ దరఖాస్తు చేసుకోవాలని అనుకున్న ఆ అమ్మాయి ఈ హఠాత్ పరినామంతో అవ్వక్కైంది. సిఫార్సు తనకు రాదని తెలిసి దరఖాస్తు చేయడానికి విరమించుకున్నట్లు భాదితరాలు " మేజర్ న్యూస్ " వద్ద వాపోయింది. మండలానికి మంజూరు కాబడిన ఆ" అగ్రికల్చర్ బీఎస్సీ" చదివిన అమ్మాయి దరఖాస్తు చేసుకోడానికి ఆ పార్టీ ప్రజా ప్రతినిధులుకు "ఇగో " అడ్డొచ్చి, ఆ అమ్మాయి అప్లికేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ, తీసుకోవద్దని అధికారులకు, అధిష్టానం నుంచి ఆదేశాలు ఇప్పించారన్న విమర్శలూ ఉన్నాయి. డిఆర్ డిఎ ద్వారా మండలం లో "అగ్రికల్చర్ బీఎస్సీ" అర్హత తో మంజూరి కాబడిన ఈ ఉద్యోగానికి, అర్హత గలవారు ఉన్నా, వారిని పక్కన పెట్టేసి, ఈ పోస్టును కూడా తమకు నచ్చిన, తాము మెచ్చిన వారికే కట్టబెట్టేందుకు అభ్యర్థి కోసం పార్టీ నాయకులు వెతుకులాట ప్రారంభించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధిష్టానం వద్ద మాట చెల్లుబాటు అవుతున్న మండల నాయకునిగా చెప్పుకుంటున్న ఆ నాయకుని సిఫార్సులతో అర్హత లేని వారికి ఆ ఉద్యోగం కట్టబెట్టేందుకు అధిష్టానం పై సదరు మండల నాయకుడు ఒత్తిడి తెస్తున్నట్లు బహిరంగనంగానే చర్చించుకుంటున్నారు. సిఫార్సులు లేనివే వెలుగు అధికారులు దరఖాస్తులు తీసుకోడానికి కూడా భయపడుతున్నారని భాదితులు ఆరోపోస్తున్నారు. ఇదిలా ఉండగా జనవరి 28 తేదీ కల్లా యాంకర్ పేరు సెలక్టు చేయబడి, 29 నుండి ఉద్యోగం పొందిన వారు జిల్లా కేంద్రానికి శిక్షణకు వెళ్లాల్సి ఉంది. అయితే ఇంత వరకూ వెలుగు అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు. ఇదంతా చూసినవారు నిరుద్యోగులపై "పవర్ ఆఫ్ పాలిటిక్స్"అంటే ఇలా ఉంటాయా!" అని ముక్కున వేలేసుకుంటున్నారు. సమయం దాటినా భర్తీకి నోచుకోని ఈ యాంకర్ ఉద్యోగంను మెరిట్ కు పట్టం కడతారా! లేదా! రాజకీయ కోణంలో, ఈ ఉద్యోగం భర్తీ అవుతోందా! లేదా కొత్తగా పార్టీలోకి వచ్చి, పార్టీ పాత తరం నాయకులపై కర్ర పెత్తనం చేస్తున్న ఆ కొంగొత్త నాయకుని సిఫార్సులకే అధినేత పట్టం కట్టబెడతారా !అన్న విషయమై ఉత్కంఠ భరితంగా నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు.

**వెలుగు ఏపిఎం రాజశేఖర్ రావు వివరణ :** మండల వెలుగు కేంద్రానికి మంజూరైన యాంకర్ మరియు సిఆర్పి ఔట్‌సోర్సింగ్ పోస్టులు నియామకంపై ఏపిఎం రాజశేఖర్ రావును "మేజర్ న్యూస్" వివరణ కోరగా, తమ కార్యాలయానికి యాంకర్ పోస్టునకు ఇంతవరకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అన్నారు. సీఆర్పీ పోస్టులకు మాత్రం చిన బంటుపల్లి, గర్భాం, బైరిపురం గ్రామాల నుంచి మూడు దరఖాస్తులు వచ్చాయని వారిని ఎంపిక చేసి డిఆర్డిఏకు నివేదిక రూపంలో తెలియజేశామన్నారు.

## సురక్షితమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



**బాడంగి, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** మండలం లోని 25 పంచాయతీల పరిధిలోని ప్రజలందరికీ సురక్షితమైన త్రాగునీటిని నిరంతరం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీపీ యజ్జల లక్ష్మి, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, టిడిపి మండల అధ్యక్షులు తెంటురవిబాబు తెలిపారు. సోమవారం బాడంగి మండలంలో 'సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్' ను వారంతా ఎంపీడీవో ఎస్.రామకృష్ణతో కలిసి ఎంపీడీఓ కార్యాలయంలో పచ్చజెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవికాలంలో గ్రామాల్లో ఎటువంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి వచ్చేనెల 26వ తేదీ వరకు మండలంలోని 41 గ్రామాల్లో ఉన్న చేతిపంపులు, రక్షిత మంచినీటి పథకాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బాడంగి పీఏసీఎస్ చైర్మన్ ఎల్.సత్యం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బి.ఆదినారాయణ, అడ్మిన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.ఎస్.శేఖర్రావు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం పెంచాలి

### - యుటిఎఫ్ పోస్టర్ విడుదల



**రామభద్రపురం, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్న ఉద్దేశ్యంతో యుటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వాల్లోపోస్టర్లను ఎంఈవోలు తిర ఎమల ప్రసాద్, పెంటయ్యల చేతులమీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ జిల్లా సహధ్య క్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ యుటీఎఫ్ ఈ రోజు ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.

బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, ఊరిలో ఉన్న బడిని కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు వంటి సౌకర్యాలపై చైతన్యం తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఇటువంటి మంచి నిర్ణయం తీసుకున్న యుటిఎఫ్ను ఎంఈవోలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా నాయకులు శశిభూషణరావు, చంటి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుధాకరరావు, ప్రధాన కార్యదర్శి శంకరరావు, కోశాధికారి వెంకట రావు, మండల యుటిఎఫ్ నాయకులు లక్ష్మంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందంటూ సిఐటియు ఆరోపణ

### వీఆర్ఏలకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలంటూ ఉప తాసిల్దార్‌కు వినతి



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకువచ్చిన లేబర్ కోడును రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలని, అదేవిధంగా వీఆర్ఏలకు ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఉపతాసిల్దార్ సంజీవ్ కుమార్‌కు రెవిన్యూ గ్రామ సేవకులు సిఐటియు జిల్లా నాయకుడు బచ్చల సూర్యనారాయణతో కలిసి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకువచ్చిన లేబర్ కోడి విధానం వలన కార్మికులు పూర్తిగా నష్టపోతున్నారని ఈ విధానం పెట్టుబడిదారులకు ప్రయోజనకరంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని తక్షణ ఉపసంహరించుకోవాలని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అదేవిధంగా రెవెన్యూ వ్యవస్థలో పని చేస్తున్న వీఆర్ఏలు వారికి పేస్కేలు గానీ డియర్ కానీ లేకపోవడం వలన ఆర్థికంగా కుటుంబాలు నిలదొక్కుకోలేని పరిస్థితి ఏర్పడుతుందంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై విమర్శించారు.

వీఆర్ఏలకు ఇప్పటివరకు 11 వేల రూపాయలు వేతనాన్ని అందిస్తున్నారని, టిఏలు డిఏలు లేకపోవడం వలన వీఆర్ఏలు పడుతున్న ఇబ్బందులను సిఐటియు జిల్లా నాయకుడు సూర్యనారాయణ ఉపటాహసిల్దార్ సంజీవ్ కుమార్ కు వివరించారు. పురుగును ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేల్‌తో పాటు టిఏలు వర్తిస్తున్న విషయాన్ని ఉప తాసిల్దార్ సంజీవ్ కుమార్ కు గుర్తు చేశారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తున్నట్లు ఈ సందర్భంగా సూర్య నారాయణ స్పష్టం చేశారు.

## సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభం..



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ వేసవిలో తాగునీరు అవసరాల దృష్ట్యా తాగునీటి బోరు మరమ్మతులు నేటి నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నేడు బోపాల రాజపురం గ్రామపంచాయతీ నుండి ప్రారంభమై ఏప్రిల్ 9వ తేదీ దత్తరాజేరు గ్రామపంచాయతో ముగుస్తుందని ఎంపీడీవో కిషోర్ కుమార్ షెడ్యూల్ విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఆయా షెడ్యూల్ వారీగా నిర్వహించినున్న సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. మండలంలోనిఅన్ని పంచాయతీలలో మొత్తం 503 బోర్లు ఉన్నాయని, వాటన్నింటి ద్వారా మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్తిరెడ్డి రమేష్, ఏఓ శివాజీ,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఇక్కట్లకు చెక్

## సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన ఎంపీపీ అనూషారెడ్డి



**భోగాపురం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎంపీపీ ఉప్పాడ అనుషారెడ్డి తెలిపారు. భోగాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఉప్పాడ అనూషారెడ్డి ఆధ్వర్యంలో సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం – 2026ను ప్రారంభించారు. మండలంలో వేసవికాలం లో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు గాను బోర్ల మరమ్మతులు చేసి త్రాగునీటికి ప్రజలు అవస్థలు పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ డి.డి. స్వరూపారాణి, డిప్యూటీ ఎంపీడీఓ గాయత్రి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ వైకుంఠం నాయుడు, జీఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి సీతారామరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మురళి కిషోర్, బోర్ మెకానిక్ లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వ్యక్తి గత విమర్శలు చేసిన వారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి : బేబి నాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** మా ప్రియతమ నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శిస్తూ,మాజీ మంత్రి, వైసిపి నాయకులు అంబటి రాంబాబు వాడినటువంటి హేయమైన భాషను పత్రికా ముఖంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ విషయంపై అంబటి రాంబాబుతో సహా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఇతర వైసీపీ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబటి రాంబాబు పై బొబ్బిలి పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. అలాగే శ్రీవారి లడ్డు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను బేబీ నాయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, సర్పంచ్ ఈశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి అల్లాడ భాస్కరరావు పాల్గొన్నారు.

# ప్రముఖ రచయిత వి.వి.బి.రామారావు ఇకలేరు



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 2: మేజర్ న్యూస్ :** ఆంధ్ర ఆంగ్ల సాహిత్యంలో ఎన్నో రచనలు చేసిన ప్రముఖ రచయిత శ్రీ వి వి బి రామారావు గారు ఆదివారం సాయం త్రం తుదిశ్వాస విడిచారు. 88ఏళ్ళ రామారావు గారు నొయిడా లో వుంటున్న తన కుమారుడు ఇంట్లో మరణించారు. 1938 జనవరి ఒకటో తేదీన జన్మించిన రామారావు గారు ఎకనామిక్స్ లోను, ఇంగ్లీష్ లోను బి.ఏ. చదివారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఇంగ్లీష్ లో మాస్టర్ డిగ్రీ పొందారు. 1957లో మహారాజాకళాశాలలో తెలుగు ట్యూటర్ గా ఉద్యోగంలో చేరిన ఈయన 1961లో ఇంగ్లీష్ లెక్చరర్ గా పదోన్నతి పొందారు.తెలుగు, ఆంగ్ల భాషల్లో నిష్ణాతులైన డాక్టర్ వివిబి సుమారు 60కు పైగా పుస్తకాలను ప్రచురించారు. తెలుగులో కథారచయితాగా మంచి పేరును సంపాదించుకున్నారు. తెలుగు భాషలో వచ్చిన మంచి సాహిత్యాన్ని ఆంగ్లంలోనికి, ఆంగ్లంలో వచ్చిన మంచి కథలను తెలుగు లోనికి అనువాదాలు చేసారు. నవలలు, కథలు, జీవిత చరిత్రలు రాయడంలో డాక్టర్ వివిబి ది అందెవేసిన చేయి. విజయనగరం మహారాజా కళాశాలలో ఇంగ్లీష్ విభాగానికి అధిపతిగా, లెక్చరర్ గా ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలచారు.

# ఉపాధిహామీ పథకం పనులు మంజూరు చేయకపోవడంపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా





**రామభద్రపురం, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని పాతరేగ గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులు మంజూరు చేయకపోవడంపై ఆ గ్రామానికి చెందిన వేతనదారులు సోవ వారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ గ్రామంలో 2025 మార్చిలో ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందడంతో అప్పటి నుంచి పనులు మంజూరు చేయలేదని, దీనివల్ల ఉ పాధిలేక వేతనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 400 మంది జాబ్కార్డులు కలిగి ఉన్నారని, సుమారు 10 నెలలు కావస్తున్నా ఎం దుకు పనులు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. మండలంలో ఈ ఏడాది అన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని, పాతరేగ గ్రామానికే ఎందుకు పనులు పెట్టలేదని ప్రశ్నించారు. దీంతో తాము ఉపాధి కోసం వలసలు పోవడం ఒకటే ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉపాధిహామి పథకం అధికారులు స్పందించి వెంటనే పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పక్కనే ఉన్న కొత్తరేగ ఫీల్డ్ అసిస్టెంట్ను ఇక్కడ ఇన్చార్జ్ నియమించి పనుల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. అనంతరం ఎంపీడీవో రత్నంకు వినతిప త్రం అందించారు. దీనిపై ఆమె మాట్లాడుతూ ఉపాధిహామి పథకం అధికారులతో మాట్లాడి పనుల మంజూరుపై మాట్లాడతానన్నారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో కిలపర్తి కన్నమ్మ, గొట్టాపు అన్నపూర్ణ, కొండవర్తి సత్యనారాయణ, లోకారపు నాగమణి, నగర పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలు నేర్చుకో

## అంబటి పై మండిపడ్డ జిల్లా పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి



**భోగాపురం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని ఉద్దేశించి వైసీపీ నేత అంబటి రాంబాబు దిగజారుడు, అశ్లీలానికి దగ్గరైన పదజాలంతో మాట్లాడటం అత్యంత నీచమైన రాజకీయ ప్రవర్తనగా రాష్ట్రమంతా తప్పు పడుతుందని తెదేపా విజయనగరం పార్లమెంట్ అధికార ప్రతినిధి నీలాపు అప్పల రామిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ ముఖ్యమంత్రి వంటి అత్యున్నత ప్రజాప్రతినిధిని ఈ స్థాయిలో దూషించడం రాజకీయ సంస్కృతి పూర్తిగా పతనమైందనే దానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. అంబటి మాటలు వైసీపీ నేతల నిర్లక్ష్య, అహంకార ధోరణిని బహిర్గతం చేస్తున్నాయన్నారు. ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగత దూషణలు చేయడం ద్వారా అంబటి ప్రజాస్వామ్యానికే అవమానం చేశారని, ఇది క్షమించరాని తప్పు అని స్పష్టం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలపై వెంటనే బహిరంగంగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై అవహేళన చేస్తే సహించేది లేదని, ప్రజల గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైతే ఉద్యమాలకు కూడా వెనుకాడమని నీలాపు అప్పల రామిరెడ్డి హెచ్చరించారు. విలువలతో కూడిన రాజకీయాలు, సంస్కారవంతమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆయన తేల్చిచెప్పారు.

# అంబటికి మతి భ్రమించింది : వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోండి

## – టీడీపీ శ్రేణులు హెచ్చరిక



**మెంటాడ, ఫిబ్రవరి2మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మతిభ్రమించిందని పిచ్చాఆసుపత్రిలో చేర్చాలని మండల టీడీపీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, అరకు పార్లమెంటరీపార్టీ అధికార ప్రతినిధి గొర్లె ముసలినాయుడు అన్నారు. సోమవారం పత్రికా సమావేశంలో మాట్లాడారు. విజనరీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన అనుచిత వాఖ్యలను ఖండించారు.రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని వైసీపీ నేతలు పన్నాగం పన్నుతున్నారని అన్నారు. అప్పుడు నిండు సభలో భువనేశ్వరిపై అసభ్యకరంగా మాట్లాడారని ఇప్పుడు సభ్యసమాజంలో అనుచిత, దిగజారుడు, అసభ్యకర వాఖ్యలు చేశారని వైసీపీ నేతలు ఇక్కడితో ఆగకుండా రెచ్చిపోతే బుద్ధిచెప్పవలసిన వస్తుందని హెచ్చరించారు.

టీటీడీ లడ్డు నెయ్యి లో వైసీపీ నేతలు కల్తీ చేసినట్లు అధికారికంగా రూఢీ అయ్యిందని, వాటినుంచి తప్పించుకోవడానికి డైవర్ట్ పాలటిక్స్ చేస్తున్నారని అన్నారు. ప్రజలు 11సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని ఈసారి సింగిల్ డిజిట్ కే పరిమితం అవుతారని అన్నారు.చంద్రబాబు పై చేసిన వాఖ్యలు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని లేదంటే అతః పాతాళానికి ప్రజలు తొక్కేస్తారని అన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కూటమి నాయకులపై చర్యలు తీసుకోవాలి

**బొబ్బిలి, ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి నాయకులు పై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం పట్టణ సిఐ కె. నారాయణరావు కు వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు.గత వైసిపి పాలనలో, తిరుమల శ్రీవారి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని,కెమికల్స్ కలిశాయని, కల్తీ జరిగిందని గత వైసిపి ప్రభుత్వం పైన,అలాగే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన నిందారహిత ఆరోపణలు చేస్తూ,రాష్ట్ర ప్రజలలో అలజడి సృష్టిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉద్దేశంతో,అధికార పార్టీ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను వెంటనే అడ్డుకొని,రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని కోరుచూ, స్థానిక టౌన్ ఇన్స్పెక్టర్ కె నారాయణ రావుకు బొబ్బిలి టౌన్ మరియు మండల వైసీపీ నాయకులు అందరూ కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్, అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి భూ దాహం నుంచి డెంకాడ మండలాన్ని కాపాడుకుంటాం

**- ముఖ్యమంత్రి భూ దాహం నుంచి డెంకాడ మండలాన్ని కాపాడుకుంటాం.**

**- డెంకాడ రైతులకు, ప్రజలకు అండగా సిపిఐ - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్**



**విజయనగరం, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చే ప్రతిసారి కార్పొరేట్ కంపెనీల పేరుతో రాష్ట్రంలో రైతుల దగ్గర నుంచి బలవంతపు భూసేకరణ చేయడంలోనే నిమగ్నమైపోతారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ దగ్గరకి విజయనగరం జిల్లా డెంకాడ మండల రైతులు, ప్రజలు ర్యాలీగా తరలివచ్చి ఐ.టి కంపెనీ పేరుతో 3000 ఎకరాల బలవంతపు భూసేకరణ ఆపాలని, విజయనగరం నుంచి నాతవలస వరకు డెంకాడ గ్రామం మధ్యలో నుంచి 150 అడుగుల రహదారి విస్తరణ చేయాలని చూస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచన విరమించుకువాలని మహా ధర్నా నిర్వహించడం జరిగింది. డెంకాడ రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) భాగస్వామ్యమై రైతులకు, ప్రజలకు అండగా నిలబడి పోరాడుతుందని బుగత అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంకాడ మండలంలో డెంకాడ, పెదాడ, బంటుపల్లి, గుణుపూరు మొదలైన గ్రామాల్లో ఐటి కంపెనీ పేరుతో 3000 వేల ఎకరాలు ఏడాదికి 2 పంటలు పండించే సాగుభూములను బలవంతంగా లాక్కోవడం వలన సుమారు 1000 మంది రైతులు భూములు కోల్పోయి, విజయనగరం నుంచి నాతవలస వరకు భోగాపురం విమానాశ్రయానికి ట్రాఫిక్ లేకుండా వెళ్ళిపోడానికి గ్రామ మధ్యలో 150 అడుగుల రహదారి విస్తరణ చేయడం వలన సుమారు 300 కుటుంబాలు ఇళ్ళు కోల్పోయి 1500 మంది ప్రజలు నిరాశ్రయులు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా గతంలో 14 ఏళ్ళు, మూడో దఫా ముఖ్యమంత్రిగా 2 ఏళ్ళు పూర్తి కావస్తున్నా చంద్రబాబు 2013 భూహక్కుల చట్టం గురించి తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటూ కనీసం చట్టాల పైన అవగహన లేని ముఖ్యమంత్రి మా రాష్ట్రంలో ఉండటం సిగ్గు చేటని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కార్పొరేట్ కంపెనీల పేరిట సేకరించిన భూముల్లో ఎన్ని కంపెనీలు పూర్తి చేశారు..? స్థానికులకు ఎంతమంది నిరుద్యోగ యువతకి శాశ్వత ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించారో చంద్రబాబు నాయుడు మీడియా ద్వారా ప్రజలకి చెప్పగలరా ప్రశ్నించారు. చంద్రబాబు గారి సుకుమారుడు లోకేష్ బాబు విశాఖపట్నంలో విలువైన ప్రభుత్వ భూములను ఉర్సా లాంటి బినామీ కార్పొరేట్ కంపెనీలకి 99 పైసలకు అమ్మేస్తామని మాటలు ఒక ప్రజాప్రతినిదిగా ఆయన స్థాయిని దిగజార్చుకోవడమేనని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తారని నమ్మి ప్రజలు కూటమి పార్టీలకి అధికారం ఇచ్చారా కానీ బలవంతపు భూదందా చేయడానికి కాదని విమర్శించారు. మీకు నిజంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని చిత్తశుద్ధి ఉంటే మీలో ఉంటే మీ దగ్గర, మీ మంత్రుల దగ్గర బినామీ పేర్లుతో ఉన్న వేలాది ఎకరాల భూముల్లో ఆ కంపెనీలు పెట్టించండని ఎద్దేవా చేశారు. డెంకాడ మండలంలో బలవంతపు భూ సేకరణ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు రైతులకు, ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) అండగా నిలబడి పోరాడుతుందని బుగత అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.నాగభూషణం, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ఎ. చరణ్, డెంకాడ పోరాట కమిటీ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు క్రాస్ ప్రోగ్రామ్ : ఎంపీపీ గేదెల



**లక్కవరపుకోట ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** ఎల్ కోట మండలంలోని 31 పంచాయతీల్లో గల 55 గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవి లో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకుగాను ముందస్తులలో భాగంగా గ్రామాల్లో గల బోర్లు రిపేర్ చేసి సిద్ధంగా ఉంచేందుకు ఇన్చార్జ్ ఎంపీడీవో ద్వారా ఆధ్వర్యంలో ఈ క్రాస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయగా ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం వ్యాను ను ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో ఏ గ్రామంలో కూడా నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో గల బోర్లను సిద్ధం చేసి మైనర్ మేజర్ రిపేర్ పనులు పూర్తి చేసేందుకు కావలసిన పూర్తి 10 లక్షలు ఏంటో కొనుగోలు చేసి ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది ద్వారా ఈ పనులు నిర్వహించేందుకు ఈ క్రాస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశామని పంచాయతీల్లోనూ సంబంధిత హేమ్లెట్ గ్రామాలలో గల ప్రజలు ఈ క్రాస్ ప్రోగ్రామ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూచించారు ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ద్వారా మండలం లోని 777 బోర్ల ను పరిశీలించి రి పేర్ లు ఉంటే వాటిని సరి చేసి విని యోగంలోకి తెస్తారు అని ఎంపీపీ తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రీ సర్వే ద్వారా రైతులకు భూ హక్కులను శాశ్వత భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ బంగార్రాజు**



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** రీసర్వే ద్వారా రైతులకు భూ హక్కులను శాశ్వత భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలో కొండగుంపాంలో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలను సోమవారం ఆయన పంపిణీ చేశారు. బంగార్రాజు మాట్లాడుతూ భూ వివాదాలకు ముగింపు పలికి రైతులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచి పతివాడ అప్పన్న, టిడిపి నాయకులు పతివాడ గోవిందరావు, కాళ్ల రాజశేఖర్, పతివాడ పోతునాయుడు, పతివాడ శంకరరావు, రెడ్డి సత్యం, వార్డు మెంబర్ మొయిద రాంబాబు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎంపీపీ



**కొత్తవలస , ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** వేసవికాలం దృశ్య కొత్తవలస మండలం ప్రజలకు త్రాగునీరు కి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిపి నీలం శెట్టి గోపమ్మ జడ్పిటిసి నేక్కల శ్రీదేవి అన్నారు. ఈ మేరకు సోమవారం కొత్తవలస మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2026 సంవత్సరమునకు సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ను ఎంపీడీవో రమణయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ జడ్పిటిసి నెక్కల శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ డిఈఆర్ పైడ్రాజు ఏ ఈ సత్య కిషోర్ మాట్లాడుతూ 45 రోజులు పాటు గ్రామాల్లో ఒక ప్రణాళిక ప్రకారం సిబ్బందికి ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు తోముదులక్షల తో అవసరాన్ని మెటీరియల్ను కొనుగోలు చేసినట్లు తెలిపారు మండలంలో ఉన్న 844 బోర్లు. రక్షిత మంచినీటి పథకం పనితీరును పరిశీలించి మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొరపల్లి శివ డిప్యూటీ ఎంపీడీవో జి రాజశేఖర్ ఏవో నాగేంద్రప్రసాద్ మండల పరిషత్ ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మొండి చేయి చూపించిన కేంద్రం

**కేంద్రాన్ని నిలదీసే దమ్ము లేని తెలుగుదేశం, జనసేన:ముప్వల**



**బొబ్బిలి, ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈసారి కూడా ఆంధ్రప్రదేస్ కి మొండిచేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముప్వల శ్రీనివాసరావు అన్నారు. బొబ్బిలి పార్టీ కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా గురించి ప్రస్తావించలేద న్నారు. విశాఖ విజయవాడ మెట్రో రైలు గురించి, రాజధానికి నిధుల గురించి అసలు ప్రస్తావించ లేదన్నారు. పేరుకే డబల్ ఇంజన్ సర్కార్ అని ఇది డబల్ ఇంజిన్ సర్కార్ కాదు డొక్కు ఇంజన్ సర్కార్ అని ఎద్దేవ్ చేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ గురించి అస్సలు మాట్లాడలేదని, దుగ్గరాజపట్నం మేజర్ వాడరేవు గురించి ప్రస్తావించలేదన్నారు. ఇంత అన్యాయం రాష్ట్రానికి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం గురించి ఈ కూటమి ప్రభుత్వం పన్నెత్తి మాటైనా అడగలేదని ధ్వజమెత్తారు ముప్వల. ఆరోజు జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రత్యేక హోదాని మోడీ మెడలు వంచి తీసుకొస్తామన్న పెద్దలు ఈరోజు ఎందుకు మాట్లాడటం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ముప్వల. ఈ అధికారాలు, పదవులు శాశ్వతం కాదని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజల సంక్షేమాన్ని కోరుకోవాలని ఇది శాశ్వతమైన పనితీరు అని ముప్వల అన్నారు. తక్షణమే ఈ విషయంపై కూటమి ప్రభుత్వం పెద్దలు నరేంద్ర మోడీని నిలదీయాలని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయకుండా అభివృద్ధి పదంలో నడిపించాలని డిమాండ్ చేశారు.

## సివిల్ సప్లయిస్ కమిషనర్ దృష్టికి డీలర్ల సమస్యలు

**- జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చొక్కాపు రామారావు**



**రామభద్రపురం, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** డీలర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అమరావతిలో సోమవారం సివిల్సప్లై కమిషనర్ సౌరబ్ గౌర్ను కలిసి వినతిపత్రం అందజేసినట్టు జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చొక్కాపు రామారావు తెలిపారు. గత కొన్ని నెలలుగా డీలర్లు కమిషన్ రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే వీటితోపాటు మరికొన్ని డీలర్ల సమస్యలు కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఒక నెల కమిషన్ రెండు మూడు రోజుల్లో డీలర్ల అకౌంట్కు జమచేస్తానని హామి ఇచ్చారని, వి ఎగతా మూడు నెలలు కమిషన్ పేమెంట్లు కూడా త్వరలోనే మరో పదిరోజుల్లోనే చెల్లిస్తామని తెలిపారు. దీనిపై డీలర్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం సివిల్సప్లైస్ ఎండీ ఢిల్లీరావును కూడా కలిసి డీలర్ల సమస్యల గురించి చర్చించామని అన్నారు.

## కొండగండ్రేడు,ముద్దాడపేటలో గ్రామ కమిటీలు నియామకం



**గుర్ల ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** మండలంలో కొండ గంట్రేడు, ముద్దాడ పేట తదితరు గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జిలు జమ్ము స్వామి నాయుడు, కెంగువ మధుసూదన్ రావు సోమవారం పర్యటించి గ్రామ కమిటీలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కుటుంబం మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ కమిటీలు వేయడం జరిగిందన్నారు.ప్రతి కార్యకర్త కమిటీ సభ్యులు పార్టీ బలోపేతమే లక్ష్యంగా నేటి నుండే కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన ప్రియతమ నేత శాసనమండలి విపక్షత నేత, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ఆదేశాలనుసారం ,జడ్పీ చైర్మన్జి,ల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు, అనుబంధం విభాగాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ మేరకు గ్రామ కమిటీల సభ్యులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జ్ బూర్లె జోగినాయుడు ,గ్రామ సర్పంచ్లు సారికి గోవింద,పల్ల సురేష్, ఎంపిటిసి రామారావు వైస్ సర్పంచ్ పాపినాయుడు,మునకాల అప్పలనాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు సారికి వెంకటత్యానారాయణ,పల్ల రామునాయుడు పార్టీ కార్యకర్తలు,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండ టీడీపీ కమిటీలు ఎప్పుడు..?

## నిరుత్సాహంలో టీడీపీ కేడర్

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వద్ద కమిటీల పంచాయతీ

**పాలకొండ, మేజర్ న్యూస్:** పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ కమిటీలు ఇంత వరకు ఏర్పాటు కాకపోవడంతో టీడీపీ శ్రేణులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అయితే రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పాలకొండ తప్పా అన్ని చోట్ల టీడీపీ కమిటీలు పూర్తి అయ్యాయి. పాలకొండలో మాత్రం నేడు.. రేపు కమిటీలు ప్రకటన జరుగుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పాలకొండ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే ఉండటం, దాంతో పాటు టీడీపీలో వర్గాలు చోటుచేసుకోవడం క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని సర్వత్ర వినిపిస్తోంది. దాంతోపాటు పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవీ టీడీపీలో వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో విఫలమయ్యారని సర్వత్ర చర్చించుకుంటున్నారు. పాలకొండ నియోజకవర్గంలో నాలుగు మండలాలు కమిటీలు, పాలకొండ, వీరఘట్టం పట్టణ కమిటీలతోపాటు పిఏసిఎస్ సంఘాలు కమిటీలు కూడా ఇంత వరకు నియమించలేకపోయారు. దీంతో పాలకొండ నియోజకవర్గంలో ఎవరికి వారే తమ వర్గం వారికి కమిటీలో చోటు దక్కుతోందని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. మహనాడు ముందు నుంచే పలు దఫాలగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జ్ తీరుపై ఓ వర్గ భగ్గమంది. దీంతో పార్టీ పరిశీలికులగా వచ్చిన వారు చేతులేత్తేశారు. తరువాత కూడా గ్రామ, వార్డు, మండల కమిటీలు నియమకంపై పెద్ద స్థాయిలో కసరత్తు జరిగింది. ఈ విషయంలో వర్గ పోరును ఎక్కడ సమన్వయం చేయలేకపోతున్నారు. ఓ వర్గం భూదేవీ తీరును సందర్భం దొరికిన ప్రతిసారీ ఎండగడుతున్నారు. ఈ సందర్భంలో అసంతృప్తి వాదులను తృప్తి పర్చటంలో ఇన్‌చార్జ్ తీసుకుంటున్న చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. బహిరంగంగానే వర్గపోరు మద్దుతు తెలుపుతున్నారని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వద్ద కమిటీల పంచాయతీ :**

పాలకొండ నియోజకవర్గ మండల, పట్టణ టీడీపీ కమిటీలు, పిఏసిఎస్‌లు నియమకంపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వద్ద పంచాయతీ జరిగింది. ఈ కమిటీలను తర్వీగతిన ప్రకటించాలని కార్యకర్తలు కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ రెండ్రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా మంత్రి చొరవతో పాలకొండ నియోజకవర్గ కమిటీలు ప్రకటించి టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు.

### ఘనంగా కళ్ళే పల్లి సదానందేశ్వర అభయాంజనేయ తీర్ధం

# అలరించిన ఎడ్ల బండి పందాలు



**లక్క వరపు కోట ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గల శ్రీ సదానంద ఈశ్వర విజయ కేశవ అభయాంజనేయ ఆలయం తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా సాయంత్రం నిర్వహించిన ఎడ్ల బండి పందాలు ఆకర్షణగా నిలిచాయి వీటిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపదండాలుగా తరలి వచ్చారు ఈ సందర్భంగా గెలుపొందిన ఎనిమిది మంది విజేతలకు తీర్థ నిర్వహకులు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి 15 వేల రూపాయలు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి బండి తుమ్మి కాపల్లి గ్రామం వారు గెల్చుకోగా రెండవ బహుమతి 12 వేల రూపాయలు పంచాడ వెంకట్రావు రేవల్లు గ్రామం బండి మూడవ బహుమతి పదివేల రూపాయలు వేములమ్మ తల్లి మై చర్ల శృంగవరం బండి వారు గెలుచుకున్నారు ఇలా మొత్తంగా ఎనిమిది బహుమతులను విజేతలకు తీర్థ నిర్వహణ కమిటీ వారు అందజేశారు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మరుపెంట-సాంబన్నవలస రహదారికి మోక్షం

- కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు - ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల వెల్లడి

- తారు రోడ్డుకు నిధులు మంజూ రు చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి - ప్రభుత్వ విప్ జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ రామారావు





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరుపెంట సాంబన్నవలస గ్రామానికి వెళ్లే రహదారిని తారు రోడ్డుగా మార్పు చేసేందుకు కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కోటి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మలలు తెలిపారు. మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో సోమవారం స్థానిక విలేక రులతో మాట్లాడారు. మరుపెంట సాంబన్నవలస గ్రామ రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురవడంతో రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయమును ఇటీవల కురుపాం నియోజకవర్గం శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో మరుపెంట సాంబన్నవలస గ్రామ రహదారిని తారు రోడ్డుగా మార్పు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి ఎప్పటినుండో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎంపీపీ రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల పేర్కొన్నారు. ఈమేరకు మరు పెంట గ్రామం నుంచి సాంబన్నవలస గ్రామం వరకు తారు రోడ్డుగా మార్పు చేసేందుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కోటి 60 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, సర్పంచ్ ఉరిటి నిర్మల చెప్పారు.

మండల పరిధిలోని ఆయా గ్రామాల రహదారులను తారు రోడ్లు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తారు రోడ్డు రహదారుల నిర్మా ణం నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు కృషిచేసిన కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల కృతజ్ఞతలు తెలిపారు.

# పిజిఆర్ఎస్‌లో పలువురు వినతులు అందజేత

### ప్రత్యేక పింఛన్ మంజూరు చేయాలని ఒలిగుంట సిద్దు వినతి అందజేత – ఎంపీడీవో జి పైడితల్లికి వినతులు అందజేత






**గరుగుబిల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరు తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లికి వినతులు అందజేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామానికి చెందిన ఒలిగుంట సిద్దుకు ప్రత్యేక దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని తల్లిదండ్రు లు సుధ, శంకరరావులు ఎంపీడీవో జి పైడితల్లిని కోరారు. సిద్దుకు విక లాంగత్వం కారణంగా మంచంకే పరిమితమై ఇంటి వద్ద ఉంటున్నా డని ప్రస్తుతం ప్రభుత్వం అందజే స్తున్న పింఛను చాలడం లేదని ఈమేరకు ప్రత్యేక పింఛన్ ను మంజూరు చేయాలని కోరారు. తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కారణంగా కుటుంబ పోషణ ఇబ్బం దిగా ఉందని ఈమేరకు తమ అబ్బాయి సిద్దుకు ప్రత్యేక పింఛన్ మంజూరు చేయాలని ఎంపీడీవో పైడితల్లిని కోరారు. ఈవిషయము ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక పింఛను మంజూరు అయ్యేలా తగు చర్యలు చేపడతామని తెలియజేశారు.

# నాపై కూడా అదే ఆధార అభమానం చూపించాలి



**ఫిబ్రవరి2,మేజర్ న్యూస్ :** గుర్ల మండలంతో మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధం మా కుటుంబ సభ్యులను ఎంతగానో అభిమానించారు, నాపై కూడా అదే అభిమానం చూపించాలని డాక్టర్ బొత్స అనూష కోరారు. సోమవారం కెల్ల గ్రామంలో పర్యటించిన డాక్టర్ బొత్స అనూష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశమై, పార్టీ అనుబంధ విభాగాల నియామకంపై మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసి నాయుడు తో కలిసి పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగుర్ల మండలం తో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేస్తూ తన తల్లి బొత్స ఝాన్సీ గతంలో ఈ ప్రాంత ప్రజలు జడ్పిటిసిగా గెలిపించి ఆదరించారని, తన తండ్రి బొత్స సత్యనారాయణ, మామయ్య చిన్న శ్రీను పై ఎంతో అభిమానం చూపించారని అన్నారు. ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు మా కుటుంబాన్ని అభిమానించి ఆదరించారని, రాబోయే రోజుల్లో అదే అభిమానం నాపై కూడా ఉంచి నన్ను కూడా ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ కెల్ల రమణ,ఏం పి టీసీ కెల్ల సూర్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు కెల్ల సురేష్, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

## మండలం లోప్రజలకు త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూడాలి : ఎంపిపి

**మెంటాడ:- ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్ :** ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిపి రెడ్డి సన్యాసి నాయుడు తెలిపారు.



ఈ మేరకు సోమవారం మెంటాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2026 సంవత్సరమునకు సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ఎంపిపి సన్యాసి నాయుడు ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు చేతులు మీదుగా జండా ఊపి ప్రారంభించడమైనది. అందు నిమిత్తం ఆటో ద్వారా మెంటాడ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు షెడ్యూల్ ప్రకారంగా బోర్ మెటీరియల్, బోరు మెకానికల్ తో రిపేర్లు నిమిత్తం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ పి సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ నవీన్, పంచాయతీ విస్తరణ అధికారి విమల కుమారి జూనియర్ అసిస్టెంట్ మెకానిక్ సూర్య నారాయణ పాల్గొన్నారు.

# భారత బడ్జెట్ 2026-27: క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు మరియు భవిష్యత్ ఆర్థిక వ్యవస్థతో వృద్ధికి కొత్తదిశ

– శ్రీ ఆశిష్‌కుమార్ చౌహాన్, ఎం.డి & సి.ఇ.ఒ. ఎన్.ఎస్.ఇ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** "కేంద్ర బడ్జెట్ 2026--27 కర్తవ్య భవన్ నుండి ప్రవేశపెట్టబడిన తొలి బడ్జెట్‌గా,గౌరవనీయ ఆర్థిక మంత్రిగారి వరుసగా తొమ్మిదవ బడ్జెట్‌గా నిలిచింది. బలమైన ఆర్థిక వృద్ధిమరియు క్రమబద్ధమైన ఆర్థిక నిర్వహణ ఒకే దిశగా ముందుకు సాగగలవనే స్పష్టమైన సందేశాన్నిఇది బలపరుస్తోంది. ఏకీకృత ఆర్థిక మార్గంలో ఈ బడ్జెట్ స్థిరంగా కొనసాగుతూ, ద్రవ్య లోటునుజిడిపిలో 4.4% నుండి 4.3%కి, రుణ -జిడిపి నిష్పత్తిని 56.1% నుండి 55.6%కి తగ్గించింది.దీంతో నాటికి 50% 1% లక్ష్యాన్ని సాధించే దిశగా భారత్ గట్టిగా ముందుకెళ్తున్నది.ఈ పరిణామాలు పెట్టుబడిదారులు మరియు మార్కెట్లకు స్థూల ఆర్థిక స్థిరత్వం మరియు విధానవిశ్వసనీయతపై బలమైన సంకేతాన్ని సూచిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు వృద్ధికి కేంద్ర ప్రేరక



శక్తిగా కొనసాగుతుండగా, ప్రభుత్వమూలధన వ్యయం సుమారు 12% పెరిగి ?12.2 లక్షల కోట్లకు చేరుకుంది.

# తామరపల్లి రెసిడెన్షియల్ కళాశాల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం...



**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సాంఘిక సంక్షేమ కళాశాల (బాలికలు)లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణతారా తెలియజేశారు. ఎంపీసీ/ బైపీసీ (ఇంగ్లీష్ మీడియం)గ్రూపులలో 160 సీట్లు భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఫిబ్రవరి 19వ తేదీలోగా ప్రవేశ పరీక్షా రుసము 100 రూపాయలు చెల్లించి దరఖాస్తులు ఫ్రీజూం వెబ్సైటు ద్వారా పూర్తి చేయవచ్చని ప్రిన్సిపల్ కృష్ణ తార తెలియజేశారు. మార్చి 1వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆమె అన్నారు. నరసన్నపేట మండలం తామరపల్లి కళాశాల కార్యాలయం నకు స్వయంగా వచ్చి కూడా దరఖాస్తులు అందించవచ్చునని ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇతర వివరాలకు 9704550010, 9494220920 నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

# పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**ఆమదాలవలస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పంటల సాగులో రైతులు తగిన యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగలుబడులు సాధించవచ్చునని జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు ఎల్. విజయ, ఏడిఏ ఆర్.రజిని తెలిపారు. ఆమదాలవలస మండలం కలివరం గ్రామంలో జాతీయ ఆహారనూనె, నూనె మిషన్ పథకంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం రబీ 2025 - 26 పంట కాలంలో పండించు నువ్వుల బ్లాక్ ప్రదర్శనపై, మేలైన యాజమాన్య పద్ధతులపై ఎంపిక చేసిన రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు. నువ్వుల పంటపై ఎరువులు యాజమాన్యం, కలుపు యాజమాన్యం,సమగ్ర సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. అపరాలు, వరి పంటలలో విత్తనశుద్ధి, కలుపు యాజమాన్యం, సమగ్ర ఎరువుల యాజమాన్యం, నీటి, పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు తెలియజేశారు. రైతుల సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, ఆముదాలవలస మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు, వీఏఏ వరప్రసాద్, సాయితేజ, రైతులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

– డెప్యూటీ ఎంపిడిఓ కు వినతి పత్రం ఇచ్చిన సిటు నేత సిర్ల



**కొత్తూరు, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** పంచాయితీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు సోమవారం డెప్యూటీ ఎంపిడిఓ లక్ష్మణరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కాసర్మికుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం అన్యాయం మని , ఇచ్చిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆయన ద్వాజమేత్తారు. పారిశుధ్య కార్మికులకు కనీసం 12 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. శానిటేషన్, చీపుర్లు, బ్లౌజులు , బూట్లు యూనిఫారం ఇవ్వాలని కోరారు. వినతిపత్రంఅందజేసిన వారిలో పంచాయితీ పారిశుధ్య కార్మికులు ప్రకాష్ , రాజు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షునిగా మెట్ట తిరుమల రావు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షునిగా మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన మెట్ట తిరుమల రావు నియమింపబడ్డారు. ఈ మేరకు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ పదవి వచ్చినందుకు గాను జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలరావుకు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావుకు, రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ పూడి తిరుపతిరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అన్ని వర్గాలకు ఆనందదాయకంగా ఉందని ఆయన తెలిపారు.

# అఖండ నామ సంకీర్తనలో పాల్గొన్న మాజీ స్పీకర్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం మెట్టెక్కివలసలో మండల వీధిలో నిర్వహించిన హరే రామ హరే కృష్ణ అఖండ నామ సంకీర్తనల మహాయజ్ఞంలో మాజీ స్పీకర్, వైసిపి పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇరవై నాలుగు గంటలు పాటు హరే రామ హరే కృష్ణ అంటూ నామ స్మరణలతో ఆ ప్రాంతంలో భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో పాల్గొన్న తమ్మినేని సీతారాంకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం కాదు..అంబేద్కర్ రాజ్యాంగం కావాలి

– రాష్ట్రంలో జంగిల్ రాజ్ పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు – కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షపూరిత దాడులకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు ఆగ్రహం – అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర మాజీ మంత్రి అప్పలరాజు నిరసన



**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు జంగిల్ రాజ్ పరిపాలన సాగిస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షపూరిత దాడులు చేస్తోందని స్థానిక వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు.రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అణచివేత ధోరణిపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే పరమావధిగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు,మాజీ మంత్రుల నివాసాలపై దాడులను మాజీ మంత్రి అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ భయభ్రాంతుల పాలన కొనసాగిస్తున్న ఈ ఆటవిక ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు చివరి వరకు పార్టీ శ్రేణులతో కలిసి పోరాడుతామని మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు,మందస ఎంపిపి దొక్కరి దానయ్య యాదవ్, వైసీపీ ఉపాధ్యక్షులు పైల చిట్టి,జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశ్వర రావు, వైసిపి మందస మండల యువజన అధ్యక్షులు సేనాపతి కిషోర్,వైసిపి పలాస రూరల్ అధ్యక్షులు దువ్వాడ రవి, మున్సిపల్ కౌన్సిలర్లు కర్రి మాధవరావు, గుజ్జు జోగారావు, దున్న నిర్మల సత్యం, బెల్లాల.శ్రీనివాసరావు, వైసిపి నేతలు అందాల శేషగిరి,చింతాడ గణపతి, బాడ జగన్నాయకులు,బత్తిన తేజ, అగ్గున సూర్యారావు, సొర్ర డిల్లేశ్వరరావు, చింతాడ.మాధవరావు,పినకాన.ముకుంద, మార్పు కృష్ణ,మార్పు వెంకటరమణ, మల్లా సురేష్, వాయిలపల్లి శ్రీనివాసరావు, సరస్వతి, మార్పు యుగంధర్,యాళ్ళ సంతోష్, రాపాక శేషగిరి, కర్రి గోపాల్, నర్తు వెంకటరమణ,కిర్రి రాజారావు, బగాది హరికృష్ణ, అంబటి ఆనంద్, మజ్జి హేమరాజు, నాగేశ్వర బృందావన్, తమ్మినాన శాంతారాం, దొక్కారి హరికృష్ణ,దల్లి జానకి రెడ్డి,ఇరోతు హేమ సుందర్,బిరాటి వల్లభ, కంచరార చినబాబు తో పాటు పలాస నియోజకవర్గ నలుమూలల నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మునగపాక గ్రామానికి నిధులు మంజూరు చేసి ఆదుకోవాలి

**- కలెక్టర్ కి సర్పంచ్ వినతి**




**మునగపాక, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో గల యాతపేట దగ్గర్లో కూలిపోయిన కల్వర్టు,నిర్మాణం చేయుటకు, నిధులు మంజూరు చేయమని సోమవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు, ఈ సందర్భంగా సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ మునగపాక గ్రామంలో గల ఆవకాలవ నుండి, సేల అప్పన్న చెరువు నుండి,యాతపేట, చెరువు కాలువ నుండి కృష్ణంరాజు కాలువకు ఆనుకొని ఉన్న కల్వర్టు మరమ్మతులకు గురై, ఈ మధ్యకాలంలో తుఫాను కారణంగా నీరు బాగా పారే యాతపేట,సంతబయల, యాతపేటలో ఉన్న డంపింగ్ యార్డ్ లోకి నీరు వెళ్లిపోయి అందులో ఉన్న బ్లీచింగ్, సున్నం, వర్మీ కంపోస్ట్, మొత్తం పాడైపోయి పంచాయతీకి తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు, ముందు జాగ్రత్తగా మళ్లీ వర్షాకాలం లో అకాల వర్షాలు, తుఫాన్ కారణంగా, సంతబయల యాతపేట మునిగిపోయే ప్రమాదం ఉందని కావున నిధులు మంజూరు చేసి మా మునగపాక గ్రామాన్ని కాపాడతారని సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.

# కొండలఅగ్రహారంలో ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం గ్రామంలో సోమవారం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో మార్మోగగా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం నుంచి మహిళలు తమ ఇళ్ల వద్ద పిండి వంటలు, నైవేద్యాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల గుండా సారె ఊరేగింపు చేపట్టారు. డప్పులు, భజనలు, భక్తి గీతాలతో ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియమ్మ, పోలిరెడ్డి రమణ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతర బందోబస్తులో పోలీసులు



**పోలాకి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, పోలాకి గ్రామంలోగ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి (జాతర) మహోత్సవ సందర్భముగా చాలామంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలను స్వీకరించగా పోలాకి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నారు.



**మాకవరపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు జరగబోయే పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ మేరకు సోమవారం మాకవరపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐ .ఎఫ్. పి ప్యానల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేశారు. గణితశాస్త్రం, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ తరగతులను నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి చదివితే మంచి మార్కులు సంపాదించవచ్చు అన్నారు. అనంతరశీ మండల విద్యాశాఖ అధికారి 2 పి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ రైజింగ్ స్టార్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్స్ తో పాటు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి కొండంత అండ

**- ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు తిరిగిన మంజూరు కాని పెన్షన్ - నేనున్నానంటూ ముందుకొచ్చిన రాంబిల్లి వైస్ ఎంపీపీ - ప్రతీ నెల 4 వేలు అందించేందుకు శ్రీకారం**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** లాలంకోడూరు గ్రామానికి చెందిన కొమ్మోజు అచ్చియ్య కుటుంబం ఆర్థికంగా చితకలపడింది.ఉన్న ఒక్కగాన ఒక్క కొడుకు కాలం చెల్లించడంతో ఆ కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది.లాలంకోడూరు గ్రామంలో ఓ చిన్న పెంకిటింటిలో భార్య భర్తలు జీవనం సాగిస్తున్నారు.అచ్చియ్యకు కొన్ని రోజులు ముందే చిన్న పాటి ప్రమాదం జరిగి కాలు విరిగి మంచాన పడ్డాడు.అప్పటి నుండి ఆ కుటుంబం మరింత ఆర్థికంగా వెనుకబడింది.అయితే అచ్చియ్య వయస్సు ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాల రికార్డుల ప్రకారం 01-08-1959 అంటే 62 సంవత్సరాలు కానీ తనకు మంజూరు చేసిన ఆధార్ కార్డులో 1971 సంవత్సరంగా రికార్డుకు ఎక్కింది.దీని కారణంగానే అచ్చియ్య ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు అలుపెరిగి పెన్షన్ కోసం తిరుగుతున్న కూడా అధికారులు తమ అర్జీను పక్కనపెడుతున్నారు.అయితే విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రాంబిల్లి వైస్ ఎంపీపీ కసిరెడ్డి నర్సింగరావు ముందుకు వచ్చి సోమవారం తన కుమార్తె జన్మదినం సందర్భంగా అచ్చియ్య కుటుంబానికి 4 వేల రూపాయలతో పాటుగా 50 కేజీల బియ్యంను అందించారు.అంతేకాకుండా అచ్చియ్యకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యే వరకు ప్రతీ నెల తమ నుండి 4 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే అచ్చియ్య పెన్షన్ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా నరసింగరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డి ఎస్ ఎన్ రాజు (బుజ్జి), వార్డు మెంబర్ కండిపిల్లి పోతురాజు,లాలం రమణ, లాలం మురళి, కోరంగి అప్పలరాజు, కసిరెడ్డి రమేష్ నాయుడు మరియు గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మునగపాకలోఉచిత మెగా కంటి వైద్య శిబిరం




**మునగపాక, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామం లో పంచాయతీ ఆఫీస్ వద్ద, జిల్లా అంధ త్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు, ఈ శిబిరం లో 116 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 21 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు, కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పై పొర చికిత్స కోసం 1,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు విశాఖపట్నం తరలించారు ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పంచాయతీ సెక్రెటరీ ఎన్ రమేష్, డాక్టర్ హరి చందన , క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలుగా కృష్ణవేణి నియామకం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ మాజీ సర్పంచ్, కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం ప్రస్తుత పాలకమండలి సభ్యురాలు చల్లా కృష్ణవేణికి మరో గౌరవం దక్కింది. జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలిగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కశింకోటలో నిర్వహించిన యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు జిల్లా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమెకు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చల్లా కృష్ణవేణి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యాదవ మహిళల సాధికారత, సామాజిక అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. యాదవ జాతి సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు యాదవ సంఘ నేతలు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈమీటార్డ్ ఏపీలోని కుప్పంలో అత్యధిక ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఈవీ రంగంలో ప్రముఖ సంస్థ ఈమోటార్డ్, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కేఏడీఏ), ఐఐటీ కాన్పూర్ కలిసి ఇప్పటివరకు ఎప్పుడూ జరగని ఒక చరిత్రాత్మక ఘట్టాన్ని సాధించాయి. 24 గంటల వ్యవధిలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ సైకిళ్లను పంపిణీ చేసి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ టైటిల్‌ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ఒక మోడల్ నియోజకవర్గంగా, మౌలిక వసతులు, పరిశ్రమలు మరియు ఈ-మొబిలిటీ కార్యక్రమాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంలోని నగరాల్లో ఒకటిగా నిలుస్తోంది. అయితే, ఈవీల అధిక ధరలు సరైన ఈవీ సేవల లభ్యత లేకపోవడం వల్ల దేశంలోని "భారత్" వర్గానికి చెందిన ప్రజలు ఇప్పటికీ వెనుకబడిన స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి "సూపర్ సైకిల్" కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా ఈమోటార్డ్ కుప్పం మరియు చిత్తూరు జిల్లాలోని 10,000కు పైగా కుటుంబాలకు శక్తినిచ్చింది. ఇందులో చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈ నిర్వాహకులు, దుకాణదారులు, పశుపాలకులు, పాల విక్రేతలు మరియు రోజువారీ ప్రయాణంపై ఆధారపడే కార్మికులు ఉన్నారు. అనేక లబ్ధిదారులకు ఇది వారి మొదటి వ్యక్తిగత వాహనంగా మారి, ఆర్థిక భారం తగ్గడంతో పాటు స్వతంత్రతను అందించింది.

# బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసీలకు అన్యాయం!

**: ఆదివాసీ నేత కిల్లో సురేంద్ర**



**అరకులోయ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ సర్కారు బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో. సురేంద్ర విమర్శించారు.స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు కేంద్ర ప్రభుత్వ పాలకులు చేసిన ప్రకటనలో వాస్తవం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పరిశీలిస్తే కేంద్ర మంత్రివర్యులు ప్రకటన సత్యదూరమని తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం 2026-2027వ సంవత్సర బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసులకు 8.8శాతం జనాభ ప్రాతిపదికన 6 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం 1లక్ష41వేలకోట్ల రుపాయిలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. వివిధ డిపార్టుమెంట్లకు (టీఎస్పీ )కింద కేటాయించారు తప్ప నేరుగా( మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ కు) కేటాయించింది కేవలం 15,421 కోట్ల రూపాయలు మాత్రమేనని,గత ఏడాది కన్నా స్వల్ప కేటాయింపులు పెంచినట్లు కనిపించిన కేటాయించిన నిధులుకూడ పూర్తి స్థాయిలో ఖర్చు చేయడం లేదన్నారు. ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను దారి మళ్లిస్తుండడంతో గిరిజనుల అభివృద్ధి ఆమడ దూరంలో ఉండిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులో (పివిటిజి)లకు పీఎం జన్మన్ యోజనకు 24 వేల కోట్లు రూపాయలు కేటాయించినట్టు చెబుతున్నప్పటికీ నిధులు లేక వేలాది ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. జన్మన్ పథకం కింద ఇళ్ల నిర్మాణ యూనిట్ ఖరీదు పెంపొందించాలని,నిర్మాణానికి కేటాయిస్తున్న2లక్షల 39 వేల రూపాయల నిధులు ఇల్లనిర్మాణనికి సరిపోవడంలేదని ఆయన వివరించారు.యూనిట్ ఖరీదును 10 లక్షలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 20 వేల కోట్లు రూపాయలు నిధులు అవసరం కాగా కేవలం 3,320 కోట్ల రూపాయలు మాత్రమే నిధులు కేటాయించి గత ఏడాది కన్నా కోత విధించడం పట్ల ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు తీవ్రంగా ఖండించారు.గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి 800 కోట్లు రూపాయల నిధులు అవసరమని గుర్తించగా,కేటాయింపులో స్పష్టత లేదని,దీంతో తాత్కాలిక భవనంలో యూనివర్సిటీ నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఏకలవ్య స్కూల్స్,హాస్టల్స్ అభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయించినట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీ పై బడ్జెట్ కేటాయింపులో ఎటువంటి ప్రస్తావన లేదని, ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం,మైనింగ్ కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు చేసిన ప్రకటన వెనుక మర్మం దాగి ఉందని తెలుస్తోందన్నారు. తూర్పు కనుమల్లోని అపారమైన సహజవనరులు, అడవులు, భూములు కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి ముమ్మరం చేసినట్లు కనిపిస్తుందని ఆయన విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ సంస్థలకు (వికాసిత్ భారత్ కు) బడ్జెట్ కేటాయింపులు జరిగినట్టు కనిపిస్తోందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో. సురేంద్ర విమర్శించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం సహాయ కార్యదర్శి ఎం.అశోక్ పాల్గొన్నారు.

# అంబటి పై హత్యాయత్నం అమానుషం

**– రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వం – వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు**




**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** వైసీపీ నేత, రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలో మాయని మచ్చగా నిలుస్తుందని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధరరావు కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం పలాసలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, వైసిపి నేత అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఇది తెలుగుదేశం ప్రభుత్వం నియంతృత్వ పాలనకు నిదర్శనమని దుర్యోధన రావు మండిపడ్డారు.అంబటి రాంబాబును అరెస్టు చేసే క్రమంలో పోలీసులు ప్రవర్తించిన తీరు, తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన రౌడీయిజం పై ప్రజలు చర్చించుకుంటున్నారని దుర్యోధరరావు ఆరోపించారు.తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు చేస్తున్న వ్యాఖ్యలు దారుణం అన్నారు.లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా మాటలు ఆడడం చంద్రబాబు కే చెల్లిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అనుస్తరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, డైవర్షన్ పాలసీ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని దుర్యోధనరావు అన్నారు.చంద్రబాబు పాలనలో రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న ఆయన తనయుడు లోకేష్ పరిపాలనలో వైఫల్యం చెందినప్పటికీ ఎలాగైనా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తన కుమారుడిని చేయాలన్న సంకల్పంతో చంద్రబాబు రాష్ట్రాన్ని దుర్మార్గపు ఆలోచనలతో ప్రజా కంటక పాలన సాగిస్తున్నారని దుర్యోధన రావు విమర్శించారు.రాష్ట్రంలో గూండారాజ్ పాలనకు ప్రభుత్వం స్వస్తి పలికి,ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీలు ఆలోచించాలని బమ్మిడి దుర్యోధన రావు హితవు పలికారు.

# ఆపదలో తోడుగా నిలిచిన మెకానిక్ సంఘాలు





**పాతపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం తెంబూరు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ జన్ని దుర్గారావు గ్యారేజ్ ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ కష్ట సమయంలో బాధితుడికి మానసికంగా, ఆర్థికంగా భరోసా కల్పించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి మెకానిక్ యూనియన్ నాయకులు ఒకే వేదికపై చేరి సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా మెకానిక్ యూనియన్ తరపున రూ.10,000, నరసన్నపేట యూనియన్ నుంచి రూ.5,000, పాతపట్నం మరియు కొత్తూరు మెకానిక్ యూనియన్ల తరపున రూ.6,100 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటిపల్లి మోహన్ రావు, జిల్లా, మండల యూనియన్ నేతలు పాల్గొని బాధితుడికి ధైర్యం చెప్పారు. ఈ సహాయం మానవత్వానికి, యూనియన్ ఐక్యతకు నిదర్శనమని పాతపట్నం మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. అనంతరం యూనియన్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కలిసి సమస్యను వివరించగా, ఆయన ఆర్డీవోను కలవాలని సూచిస్తూ పత్రాలు అందజేశారు.

# హెల్మెట్ ధరించండి మీ గమ్యానికి సురక్షితంగా చేరండి..

**: అరకు సీఐ హిమగిరి..**



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వారి వారి యొక్క గమ్యానికి సురక్షితంగా చేరాలని అరకు సీఐ హిమగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మూడు రోజుల జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహ దారులు వారి వారి పనులపై నిమగ్నం అవుతూ ప్రయాణాలను సాగిస్తుంటారని ఈ తరుణంలో హెల్మెంట్ను ఉపయోగించకపోవడం వల్ల ప్రమాదాలు వాటిల్లితే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఏ టువంటి అత్యవసర పనులు ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనం ద్వారా ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో హెల్మెంట్ ధరించకుండా ప్రయాణాలు సాగించిన 11 మందిపై ఎండి ఫైన్లు కు సంబంధించి రెండు ద్విచక్ర వాహనదారులకు ఎం వి చలానా వాట్సఅప్ ద్వారా డుంబ్రిగూడ పోలీస్ స్టేషన్ ద్వారా ఫైన్ కట్టించడమైనదని, సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ పోలీస్ సిబ్బంది ధర్మ ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ చారిత్రాత్మకం

**: ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా చారిత్రాత్మకంగా ఉందని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. అచ్యుతాపురం టీడీపీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రూపొందించిన ఈ బడ్జెట్ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు అదనపు నిధులు కేటాయించడం రాష్ట్రానికి కీలకంగా మారుతుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి మేరకు అమరావతి రాజధాని అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడం అభినందనీయమని చెప్పారు. పల్లె ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు పెంచడం ద్వారా గ్రామీణ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్ స్పష్టమైన భరోసా ఇస్తోందన్నారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ ముందుకు సాగుతుందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేసిన సూచనలను కేంద్రం పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు చేసే బడ్జెట్లు కొనసాగుతాయని ప్రగడ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, కర్రి వెంకటరమణ, కట్టుమూరి చిట్టేశ్వరావు, గుర్రం గోవింద తదితరులు పాల్గొ పాల్గొన్నారు.

## నేడు శంభువానిపాలెంలో పరదేశిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువానిపాలెం గ్రామంలో మంగళవారం (నేడు) శ్రీ పరదేశిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యములతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 15 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు, వెయ్యి రూపాయలు చొప్పున బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శిక్షణ తరగతులకు హాజరైన తెలుగు తమ్ముళ్లు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** టిడిపి ప్రతిష్టాత్మకంగా మంగళగిరిలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు పీలా తులసీరామ్ మాట్లాడుతూ టిడిపి ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. రెండు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. మొదటిరోజు ప్రభుత్వ విప్, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పర్యవేక్షణలో శిక్షణ తరగతులలో తనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల అప్పారావు నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జి పతివాడ చిన్నయ్య నాయుడు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పెన్ కాక్ శిలాట్ పోటీలలో పథకాలు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఉత్తరాఖండ్ డెహరా డ్యూన్ పేరేడ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో జనవరి 29 వ తేది నుండి ఫిబ్రవరి 1 వ తేది వరకు జరిగిన 3 వ అల్ ఇండియా జాతీయ స్థాయి పోటీలలో జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ తరుపున కోటబొమ్మాళికి చెందిన నక్క జస్వంత్ రజత పథకం సాధించగా, ముంగి అర్జున్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పి. మనోజ్ సాయి, జిల్లా పెన్ కాక్ శిలాట్ అసోసియేషన్ అధ్యక్షులు రేగిడి దయమయ, ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్ నాయుడు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు రమేష్, కల్లి నాగయ్య రెడ్డి, కోరాడ పెద్ద గోవిందరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు కరాటే కోచ్ సామ గౌతం కుమార్ కు తెలియజేసారు.

# భూ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి పాలన

**- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

**- వాకపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** భూమి హక్కుల పరిరక్షణ, రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వాకపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, అధికారిక రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు. వాకపల్లి గ్రామానికి చెందిన మొత్తం 690 మంది ఖాతాదారులకు ఈ నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పుస్తకాలు రైతుల భూమిపై పూర్తి స్థాయి చట్టబద్ధమైన హక్కులను కల్పిస్తాయని, బ్యాంకు రుణాలు పొందేందుకు ఇవి ఎంతో కీలకంగా మారుతాయని ఆయన వివరించారు. రెవెన్యూ యంత్రాంగం గ్రామాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు, వారి ఆస్తికి రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ప్రతి రైతుకూ అర్హత మేరకు పాస్ పుస్తకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడునాయుడు,పూడి సత్యారావు, మాజీ ఎంపిటిసి పెనగంటి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి పై కేసును తీవ్రంగా ఖండిస్తాం

**- అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై హత్యాయత్నంనకు ప్రయత్నించి "ఇల్లు- ఆఫీస్ లను" ద్వంసం చేసి నిప్పు పెట్టడం అమానుషం, బాధితులు పైనే కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండించిన : వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రులు వైయస్సార్ సీనియర్ నాయకులు "అంబటి రాంబాబు "జోగి రమేష్"గారిలపై కూటమి నాయకులు రాడ్లు, కర్రలు,రాళ్లు వంటి మరణాయుధాలు తో దాడి చేయడం సిగ్గుచేటని,ఇలా ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేసి, నిప్పులు పెట్టే, చివరికి బాధితుల పైన కేసులు పెట్టి జైలుకు పంపించే సంస్కృతిని కొత్తగా తీసుకువస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమైన దారి. దీని ఫలితాలు భవిష్యత్తులో చాలా దారుణంగా ఉంటాయి. అప్పుడెప్పుడో బిహార్‌లో "జంగిల్ రాజ్" నడిచిందని విన్నా ఇప్పుడు అదే దృశ్యాలు మన కళ్లముందే కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా లేదా? విధ్వంస ఘటనలపై తీసుకునే చర్యలు ఏమైనా ఉన్నాయా? ఇల్లుపైన,ఆఫీస్ పైన,వాహనాలును విధ్వంసం చేసి నిప్పు పెట్టడం ద్వారా,ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని ,రాజకీయాల్లో ఇటువంటి ధోరణి మంచి పద్ధతి కాదని అనకాపల్లి జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు మండిపడ్డారు. దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా "కాపు మరియు గౌడ్ " సామాజిక వర్గాలకు చెందిన నేతలు పైన జరిగిన దాడిలా అభివర్ణించారు. టువంటివి పునరావృతం కాకుండా చర్య తీసుకోవాలని, కాపు నేతలకు రక్షణ కల్పించాలని, గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం లోనే కాపు నేత స్వర్గీయ వంగవీటి మోహనరంగాని పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేసారు. అలాగే కాపు ఉద్యమ సమయంలో ముద్రగడ పద్మనాభం ని కూడా వారి కుటుంబ సభ్యులను సభ్య సమాజం తలదించుకునే విధంగా రోడ్డునఇడ్చారని,మొన్న కాపు నాయకులు అంబటి రాంబాబు,నిన్న "గౌడ్" నాయకులు జోగి రమేష్ వారి కుటుంబ సభ్యులను భయోందాలను గురి చేయడం.మంచి పద్ధతి కాదని,రక్షించవలసిన వారే బక్షించే విధంగా కూటమి నాయకులు తీరు ఉందని,"కాపు-గౌడ్ " నేతలు అంబటి రాంబాబు,జోగి రమేష్ గారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, చోడిపల్లి అప్పారావు డిమాండ్ చేసారు. మాజీ జవీ జగన్ గారిని అమ్మనా బూతులు తిడితే! ఆనాడు మేం ఇలానే దాడులు చేశామా? ఇప్పటికైనా? ఇలాంటివి కూటమి ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి - పి జిఆర్.ఎస్ కు-215, రెవెన్యూ క్లినిక్ కు- 276 అర్జీలు - డి.అర్వో వై.సత్యన్నారాయణ రావు**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1, 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమలలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ, బి జె ఆర్ ఎస్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామమణి లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 215మరియు రెవిన్యూ క్లినిక్ లో 276 అర్జీలు మొత్తం 491 అర్జీలు స్వీకరించడం జరిగిందని డి. అర్వో తెలిపారు.కార్యక్రమంలో కె ఆర్‌ఆర్ సి, బిజెఆర్ఎస్, ఎన్ఎటిబి, ఎపిఐఐ సి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, డి ఆర్డి ఎ, మెప్మా, ఐసిడి ఎస్, శచి దేవి, కె సరోజినీ, సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేసుకోవాలి



**మెలియాపుట్టి, జనవరి 2, మేజర్‌న్యూస్:** రబీ కాలంలో పండించిన పంటలకు రైతులు పంట నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు కోరారు. సోమవారం మెలియాపుట్టి మండలంలోని కోసమాల, జాడుపల్లి, పట్టుపురం గ్రామాలలో జరుగుతున్న పంటల నమోదు పరిశీలించారు.మెలియాపుట్టీ మండలంలో రైతు సేవ కేంద్ర పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట నమోదుకు ఫిబ్రవరి 20 వ తేదీ ఆఖరి తేదీ అని తెలిపారు.రైతు సోదరులందరూ కూడా స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించి విధిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే రబి కాలంలో పండించే పంటలకు అవసరమైన ఎరువులు ప్రైవేటు దుకాణాలలో శ్రీ శ్రీనివాస్ ఫెర్రిలైజర్ అండ్ కో, మెలియాపుట్టి...9 టన్నులు, శ్రీ రామ ట్రేడర్లు, మెలియాపుట్టీ...7.9 టన్నులు అలాగే రైతు సేవకేంద్రం ,చేపర నందు...1.8 టన్నులు యూరియా ఎరువులు లభ్యంగా ఉన్నాయని తెలిపారు.అలాగే ఎరువులు కావలసిన రైతులు స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులకు సంప్రదించి ఎరువులు పొందవచ్చు అన్నారు.

## న్యాయవాది మన్మధరావును కోల్పోవడం బాధాకరం



**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పలాస కోర్టులో గత 20 సంవత్సరాల నుంచి న్యాయవాదిగా పని చేస్తూ కిడ్నీ వ్యాధితో ఆకస్మికంగా మృతి చెందిన యువకుడు,ఉత్సాహంతుడు కొర్ల మన్మధ మృతిచెందరం ఎంతో బాధాకరమని పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు అన్నారు.గత బుధవారం పలాస కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మన్మధరావు మృతి చెందారు.ఈ సందర్భంగా పలాస కోర్టులో సోమవారం బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గని (ఫజాబ్ అహ్మద్) ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కొర్ల మన్మధరావు విభేదాలకు దూరంగా ఉంటూ అందరి తో స్నేహభావం తో మెలిగే వారని,ఇంత చిన్న వయసులో ఆయన మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు.ఒక సామాజిక వర్గానికి పెద్ద దిక్కు గా ఆయన గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ అందరికీ ఎన్నో సేవలు అందించారని, ఎంతో మంది పేదలకు ఉచితంగా న్యాయ సేవలు కూడా అందించారని అటువంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నామని అన్నారు.ఆయన ఆత్మ శాంతికి న్యాయవాదులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,కోశాధికారి,పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణ



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** చిన్న ,సన్న కారు రైతులు ఒక సమూహంగా ఏర్పడి తమ ఆదాయం పెంచుకోవడమే రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రధాన ఉద్దేశం అని డిఆర్డిఏ డిపిఎం. నారాయణరావు అన్నారు. సోమవారం మెలియాపుట్టి వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్ ఈ ఆర్ పి మరియు బ్రెడ్ అనుసంధానముతో మెరింగ మిల్లెట్స్ మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన చేస్తామన్నారు.సంఘాలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ .శివకుమార్ ,ఏపీఎం త్రినాధమ్మ , పి . తిలోత్తమ, సవర ఢిల్లీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చాగంటి సభా ఏర్పాట్లు అదిరిపోవాలి

**- పరిశీలించిన టీడీపీ నేతలు**



**నక్కపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఈ నెల5 సాయంత్రం 5 గంటలకు ఉపమాక క్షేత్రంలో జరగనున్న ప్రముఖ ప్రవచనచక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు సభా ఏర్పాట్లు అదిరిపోవాలని, జనసమీకరణను దృష్టిలో వుంచుకుని పక్కా ఏర్పాట్లు చేయాలని హోం మంత్రి అనిత ఆదేశించడంతో పార్టీ శ్రేణులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నాయి. సోమవారం ఉపమాక ఆలయంలో చాగంటి వారి ఆధ్యాత్మిక సభకు సంబంధించి చే పట్టనున్న ఏర్పాట్లపై హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి వేణు, ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కురందాసు నూకరాజు, పీఏ సీఎస్ పర్సన్ ఇన్చార్జిలు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆధ్యాత్మికవేత్త పేకేటి రాజారావు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు,గోసల శ్రీకాంత్ తదితరులు చర్చించారు. సభావేదిక ముందు మహిళలు వుంటారని, ఆ వెనుక పురుషుల కోసం కార్పెట్లతో పాటు, కుర్చీలు ఏర్పాటు చేయాలని టీటీడీ పలుశాఖలకు చెందిన అధికారులకు సూచించారు. సౌండ్ సిస్టమ్, ఎస్ఈడీ స్క్రీన్లు, కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వచ్చిన భక్తులకు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ప్రసాదాలను తయారు చేసి పంపిణీ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని కొప్పిశెట్టి బుజ్జి చెప్పారు. చాగంటి ప్రవ చనాలకు 5 వేలమంది వస్తారని అంచనావేస్తున్నామని, వారందరికీ వాటర్బటిల్స్ ను కూడా అందజేస్తావమని చెప్పారు.

## మహిళా రక్షణే ధ్యేయంగా శక్తి యాప్..



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం శక్తి టీం 2 ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజి, ఆమదాలవలస మున్సిపాలిటీ చింతాడ గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మహిళలకు, సిబ్బందికి శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించి యాప్, డౌన్లోడ్ చేసుకోవడం గురించి,మహిళలకు ఏ విధమైన చట్టాలు ఉన్నాయో తెలిసి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా రక్షణకు ఈ యాప్ రూపొందించింది అన్నారు. శక్తి యాప్ లోని అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్లు 112,1091,101,1073,1972,1930,1098,108గురించి వివరించి అవి పని చేయు విధానాన్ని తెలియజేశారు. డ్రగ్స్ మహమ్మారి నుండి యువతను కాపాడడం గురించి, పోక్సోచట్టం గురించి, మానవ అక్రమ రవాణా గురించి వివరిస్తూ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శక్తి టీమ్ ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కింతలి కోపరేటివ్ సొసైటీ రైతులకు వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమం



**విమాడుగుల, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలం లొ కింతలి కోపరేటివ్ సొసైటీ రైతులకు వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో కింతలి కోఆపరేటివ్ పర్సన్ ఇంచార్జ్ ఉండూరు దేముడు మాట్లాడుతూ కింతలి సొసైటీ పరిధిలో రైతులకు 528 మందికి 11 34 388 వడ్డీ రాయితీ గా రావడం జరిగింది కింతలి కేవల్లాపురం అవరు వాడ ఎల్ పొన్నవోలు జాలంపల్లి పొంగలి పాక గ్రామాల రైతులకు 77 క్రాప్ లోన్ పై తీసుకున్న సకాలంలో రెన్యువల్ చేసుకొని రైతులకు 4/వడ్డీ రైతుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని సొసైటీ రైతులకు 59 సంవత్సరాలు లోపు సహజ మరణానికి 50,000 ప్రమాదానికి రెండు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వబడుతుంది అని ఒక ఎకరానికి క్రాప్ లోను లక్ష రూపాయలు 7% వ్యవసాయ ఇతర లోన్లు అయితే ఎకరానికి 5 లక్షల రూపాయలు 12%5 వడ్డీకి ఇవ్వబడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉండూరు దేము డు చైర్ పర్సన్ కోపరేటివ్ బ్యాంక్ కింతలి నమ్మి అర్జున డైరెక్టర్ కెమిశెట్టి గణేష్ డైరెక్టర్ మైసర్ల సన్యాసినాయుడు ఎంపీటీసీ బడుగు సీతారామయ్య ఎంపీటీసీ కేవల్లాపురం చింతలపాటి రాజు ఎక్స్ ఎంపీటీసీ పల్లా శ్రీనివాసరావు ఎక్స్ సర్పంచ్ జాలంపల్లి కలవలపల్లి సోమన్న దొర ఎక్స్ ఎంపీటీసీ తాళపు రెడ్డి సోమన్న దొర ఎక్స్ సర్పంచ్ మజ్జి బాబ్జి గ్రామ శాఖ టిడిపి అధ్యక్షులు మై చర్ల నాయుడు జనసేన నాయకులు రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయకపోతే చర్యలు

**మెలియాపుట్టి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు వేగవంతం చేయకపోతే చర్యలు తప్పవని మెలియాపుట్టి ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ అన్నారు.సోమవారం ఉపాధి హామీ సిబ్బందితో మెలియాపుట్టిలో సమావేశం నిర్వహించారు గ్రామపంచాయతీలలో పనులు వేగవంతం చేయాలని, ఇదివరకు చేసిన పనులు కంప్లీట్ చేయాలని అన్నారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులు పై సమీక్షించారు. ఆయనతోపాటు ఏపీఓ రవి,ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, మజ్జి, సాంకేతిక క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



# ఇటీవలే స్వర్గస్తులైన రాజన్నపాలెం మడుతురు గ్రామాల కుటుంబాలను పరామర్శించిన

**– రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం రాజనపాలెం గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజాన అప్పలనాయుడు (నాయుడు మాస్టారు) కుటుంబాన్ని, మడుతూరు గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన మాజీ మండల అధ్యక్షులు మోటూరు త్రినాధ స్వామి (మున్సిబు) కుటుంబాన్ని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి, వార్ల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ భాస్కర్ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ రాజన్న అప్పలనాయుడు గారు, సీనియర్ నాయకులు లాలం రాము, యాంద్ర అప్పలనాయుడు, దేశంశెట్టి నూకరాజు, పిల్లా వరలక్ష్మి, దేశంశెట్టి కాసుబాబు తదితరులు పాల్గొన్నారు

# ఫ్యాక్టరీకి సరఫరా చేసిన చెరుకు బకాయిలు విడుదల చేయాలి



**రావికమతం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి సరఫరా చేసిన చెరుకు బకాయిలు విడుదల చేయాలని సోమవారం పీజీఆర్ఎస్ లో మేడివాడి గ్రామానికి చెందిన రైతులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. గత ఏడాది రుణం తెచ్చి సాగుచేసిన చెరుకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి సరఫరా చేసామని వినతి పత్రంలో పేర్కొన్నారు. నెలలు గడుస్తున్న దీనికి సంబంధించిన మొత్తం ఫ్యాక్టరీ చెల్లించ లేదని దీనివలన తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై అనకాపల్లి జిల్లా కలెక్టర్కు నర్సీపట్నం ఆర్డీవోకు రావికమతం మండలానికి సంబంధించిన పది ఫిర్యాదులు పిజిఆర్ఎస్ లో వచ్చాయని చెప్పారు.

# ప్రగడను మర్యాదపూర్వకంగా కలిసిన రామన్నపాలెం టిడిపి నాయకులు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 2 మేజర్‌న్యూస్:** మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి నాయుడుబాబు ఇటీవల తెలుగుదేశం పార్టీలోకి చేరిన తరువాత రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని, అందరిని ఐక్యమత్యంగా కలుపుకొని తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ కుటుంబం అందరిదీ అనే భావనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధర్మిరెడ్డి సన్యాసినాయుడు , సీనియర్ నాయకులు ధర్మిరెడ్డి అప్పారావు, ధర్మిరెడ్డి సన్యాసినాయుడు (ట్రావెల్),లాలం సత్తిబాబు, ధర్మిరెడ్డి రామకృష్ణ, సన్నిబాబు, డిఎస్ఆర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 66 ఫిర్యాదుల స్వీకరణ

**– సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 66 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 32, మోసపూరిత వ్యవహారాలు 3, కుటుంబ కలహాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 29 ఉన్నాయని, ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ "ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి," అని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పథకాలు సాధించిన క్లారెట్ విద్యార్థులు



**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి పెన్ కాక్ శిలాట్ పోటీలలో పథకాలు సాధించిన నరసన్నపేట సెయింట్ క్లారెట్ విద్యార్థులు. ఉత్తరకాండ్ రాష్ట్రంలోని డెహరా డ్యూన్ లో పేరేడ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో జనవరి 29 వ తేది నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జరిగిన 3 వ అల్ ఇండియా జాతీయ స్థాయి పోటీల లో శ్రీకాకుళం జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ తరుపున ఈ పోటీలలో పాల్గొని పలు పథకాలు సాధించిన నరసన్నపేట సెయింట్ క్లారెట్ స్కూల్ విద్యార్థులు నక్క జస్వంత్, రజిత పథకం సాధించగా ముంగి అర్జున్, కాంశ్య పథకం సాధించారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పి. మనోజ్ సాయి జిల్లా పెన్ కాక్ శిలాట్ అసోసియేషన్ అధ్యక్షులు రేగిడి దయమయ, ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్ నాయుడు, సెయింట్ క్లారెట్ ప్రిన్సిపాల్ ఫాథర్ బాలాకుమార్, కరెస్పాండంట్ ఫాథర్ విలియం, అడ్మినిస్ట్రేటర్ ఫాథర్ థామస్ ,కోచ్ సామ గౌతమ్ కుమార్ క్రీడాకారులను అభినందించారు..

# మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు..




**పోలాకి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఈ ఈ ఎం టి రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్ష లో సత్తా చాటారు. 600 మండలాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షలో పోటీ పడగా కేవలం 19 మండలాల విద్యార్థులు మాత్రమే మండల ప్రథమ బహుమతిని సాధించారు. 19 మందిలో ఈదులువలస మోడల్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి జి మేఘన ఉండటం అభినందించ తగ్గ విషయమని ప్రిన్సిపల్ పైడి ప్రవీణా తెలియజేశారు. నిర్వాహకులు గోల్డ్ మెడల్ తో పాటు వేయి రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థి : జిల్లా స్థాయిలో నిర్వహించిన గ్రిగ్స్ గర్ల్స్ అథ్లెటిక్స్ మీట్ లో ఏపీఎంస్ ఈదులవలసలో 8 వ తరగతి చదువుతున్న పి. ఝాన్సీ 800 విభాగంలో గోల్డ్, 1500 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిందని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇరువురు విద్యార్థులను ప్రిన్సిపల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం, పిడి, ఎం. నీలం అభినందించారు

# సందడిగా ఇంటర్నేషనల్ వైశ్య పేరడేసిన్ ఐవి యఫ్ ప్రమాణ స్వీకారం

**విమాడుగుల, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** 1 తేదీ ఆదివారం తాడేపల్లిగూడెం లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐ.వి.యఫ్.) సమావేశం సందడిగా నిర్వహించారు. ముందుగా స్టేట్ ప్రెసిడెంట్గా కోన శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం స్టేట్ సెక్రటరీ లు. ట్రెజరర్లు ప్రమాణస్వీకారం అనంతరం స్టేట్ ప్రెసిడెంట్.లు తోపాటు అనకాపల్లి జిల్లా (ఐ.వి.యఫ్.)వైశ్య ఫెడరేషన్ చైర్మన్గా శ్రీనాథు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మాడుగులలో శ్రీనాథు శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా నియమించారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందిస్తున్న వారందరికీ ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి కాలం మూడు సంవత్సరాలు పాటు కొనసాగుతుందని శ్రీనాథు శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ప్రతి మండలంలోని కమిటీని ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి తనవంతుకృషి చేస్తానని ఆయన తెలిపారు.



# వికసిత్ భారత్ – 2047 డిబేట్‌లో హరీష్ కు మొదటి బహుమతి

**మాకవరపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు చిత్తూరులో మైభారత్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్--2047 అంశంపై డిబేట్ కార్యక్రమం జరిగింది. ఈ డిబేట్‌లో సుమారు 50 మంది యువకులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ పోటీలో మాకవరపాలెం మండలం గంగవరం గ్రామానికి చెందిన బివికె.హరీష్ ప్రతిభ కనబర్చి మొదటి బహుమతిని సాధించారు. హరీష్ సాధించిన విజయం పట్ల నిర్వాహకులు, స్థానిక యువకులు ఆయనను అభినందించారు. యువతలో చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 102 ఫిర్యాదులు

- ఫిర్యాదుదారుల సమస్యను శ్రద్ధగా ఆలకించిన సిపి..
- ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి..
- అధికారులకు స్పష్టమైన ఆదేశం

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)




ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది.ఈ పీజీఆర్ఎస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మొత్తం102 ఫిర్యాదులను స్వీకరించారు.

పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు.ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు.సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు.నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు–పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీ లు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ కు 129 వినతులు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 129 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనరు మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 129 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 06, మధురవాడ జోన్ కు 13, ఈస్ట్ జోన్ కు 29, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 15, సౌత్ జోన్ కు 15, పెందుర్తి జోన్ కు 13, అగనంపూడి జోన్ కు 03, గాజువాక జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఙ అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 14, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 129 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్లు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డీసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీగా లోచన్ కుమార్ ఎంపిక..

- సాధారణ కుటుంబం నుంచి పోలీస్ అధికారి స్థాయికి
- భూపేష్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచిన యువకుడు



**విశాఖ సిటీ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నగరంలోని 34వ వార్డు భూపేష్‌నగర్ ప్రాంతానికి చెందిన చెల్లుబోయిన లోచన్ కుమార్ పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో డీఎస్పీగా ఎంపికై అరుదైన విజయాన్ని సాధించాడు.ఉద్యోగం చేస్తూనే గ్రూప్--1 పరీక్షలకు సన్నద్ధమై ఉన్నత పోలీస్ అధికారి స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. లోచన్ కుమార్ తండ్రి రవిశంకర్ శ్రీనివాస్ నేవల్ డాక్ యార్డులో ఉద్యోగిగా సేవలందిస్తూ కుటుంబాన్ని పోషించారు. తల్లి సత్యవతి గృహిణిగా కుమారుని లక్ష్యాలకు అండగా నిలిచారు. తల్లిదండ్రుల త్యాగం, ఆశయాలే తన జీవితానికి మార్గదర్శకమని లోచన్ కుమార్ వెల్లడించారు. ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలలో పూర్తి చేసిన లోచన్ కుమార్, ఇంటర్మీడియట్ విద్యను గాయత్రి కళాశాలలో కొనసాగించాడు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేశాడు. చదువుతో పాటు పోటీ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగాడు. 2024లో ఆర్ఎస్ఐగా ఎంపికైన లోచన్ కుమార్, విధి నిర్వహణతో పాటు రోజువారీ చదువును సమన్వయం చేస్తూ గ్రూప్--1 పరీక్షలకు కఠినంగా సిద్ధమయ్యాడు. అలసటకు లోనుకాక నిరంతర సాధన కొనసాగించడంతో తాజా ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికై తన సత్తా ఏంటో నిరూపించాడు. తల్లిదండ్రుల కోరిక మేరకే ఈ లక్ష్యాన్ని ఎంచుకున్నానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన విజయమని లోచన్ కుమార్ స్పష్టం చేశాడు. కుమారుని ఎంపికపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయగా, బంధువులు, స్నేహితులు, స్థానికులు అభినందనలతో ముంచెత్తారు. భూపేష్‌నగర్ ప్రాంతమంతా ఈ విజయంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. సాధారణ కుటుంబ నేపథ్యంతో కూడా ఉన్నత స్థాయికి చేరవచ్చని లోచన్ కుమార్ సాధించిన విజయం స్పష్టంగా చూపిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆయన ప్రయాణం రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## సెమిస్టర్ పరీక్షలను ఆచార్య పి. కింగ్ ఆకస్మికంగా తనిఖీ



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ అఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ లో జరుగుతున్నా సెమిస్టర్ పరీక్షలను నేడు రెక్టార్ ఆచార్య పి. కింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్షల నిర్వహణ విధానం పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు పటిష్టంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరెక్టర్ ఆచార్య జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**ఆరిలోవ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శ్రీకాంత్ నగర్ వరల్డ్ విజన్ స్కూల్ దగ్గర బాక్స్ కల్వర్టు, గెడ్డ కాంక్రీట్ వాల్, శివాజీ నగర్ దగ్గర గెడ్డ కాంక్రీట్ వాల్ కి 3కోట్ల34లక్షల80 వేల రూపాయలు జీవీఎంసీ నిధులతో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 3కోట్ల 34 లక్షల 80 వేల రూపాయల నిధులతో గేడ్డలు కాంక్రీట్ పనులు చేయనున్నట్లు తెలిపారు. పనులను సత్వరమే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ శాంతిరాజు, డిఈ చంద్రమౌళి, జనసేన వార్డు అధ్యక్షులు నీలి పైడిరాజు, ప్రధాన కార్యదర్శితురకపూడిబాలస్వామి, తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు,యువత అధ్యక్షులు వడిసెల.శ్రీను, కూటమి నాయకులు గోపికృష్ణ గణపతి, భాష మనీ శ్రీదేవి,కర్రి.లక్ష్మి, ఎస్.కె లలూ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు



**ఆనందపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఆనందపురం జంక్షన్ లో ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ దళాయి ఆధ్వర్యంలో విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం అవసరమని, చెప్పారు ఆనందపురం జంక్షన్ వద్ద ఓ ఎస్ జి ఫౌండేషన్ మరియు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించాలంటే వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, తెలిపారు లా అండ్ ఆర్డర్ ఎస్ ఐ శివ, ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పితల గోవింద్, చల్ల రామిరెడ్డి, యారంశెట్టి సంతోష్, పైడిరాజు, జోనల్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, సలహాదారు కోన ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, సహాయ కార్యదర్శి కె. నారాయణరావు, వినోద్, పి. సుధాకరరెడ్డి, రఘు, శ్రీనివాస్, శ్రీ వెంటేశ్వర స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకుంటామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# కరాటే పోటీల్లో బాలికలు ప్రతిభ

**● అభినందించిన పాఠశాల యాజమాన్యం**

**భీమిలి, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** బాల బాలికల కు విద్యతోపాటు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో సహకరిస్తాయని బ్లూమింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ సుకుమార్ పాణిగ్రాహి పేర్కొన్నారు.విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం రేఖవాని పాలెం బ్లూమింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ సుకుమార్ పాణిగ్రాహి ప్రతిభ కనబరిచిన బాలికలను సోమవారం అభినందించారు. తొమ్మిదవ అంతర్జాతీయ కరాటే పోటీలు స్వర్ణ భారతి స్టేడియం వేదికగా మూడు రోజులపాటు జరిగాయి. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో నిర్వహించారు ఈ పోటీలకు రేఖవాని పాలెం బ్లూమింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి మూడేళ్ల నుండి ఏడేళ్ల వయసు కలిగిన 6 మంది బాలికలు కరాటే,స్కేటింగ్ విభాగాల పోటీలలో పాల్గొన్నారు. వీరిలో కె బ్లెస్సి అనే ఆరేళ్ల బాలిక కరాటే లో ఓ విభాగమైన కాటా లో బంగారు పతకం, మరో విభాగమైన కుమితే లో సిల్వర్ పతకాన్ని సాధించింది. బ్లెస్సి తోపాటు ఎం సాధ్య, టి హన్విక, జి. గహనవి, జి హన్విత లు కూడా పథకాలు సాధించారు. వీరితోపాటు స్కేటింగ్ విభాగంలో



యూకేజీ చదువుతున్న ఎం. సంయుక్త జిల్లా స్థాయిలో పతకాన్ని సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారు. దీంతో పాఠశాల డైరెక్టర్ సుకుమార్ పాణిగ్రాహి ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి లు ప్రతిభ కనబరిచిన బాలికలతో పాటు మాస్టర్ రెమో యాదవ్,కోచ్ రాంబాబు,నిఖిల్ లను అభినందించారు. కరాటే , స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన బాలికలతో పాటు మరింత మందిని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీసుకెళ్లే విధంగా సుశిక్షితులైన శిక్షకుల పర్యవేక్షణలో క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించామని డైరెక్టర్ సుకుమార్ పాణిగ్రాహి తెలిపారు.

## దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**భీమిలి, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** చిప్పాడ దివిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో మండలంలోని టి నగరపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో బాలల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ శోభారాణి పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతా వరణం లో ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను మరియు ప్రథమ చికిత్స వస్తు సామాగ్రి దివిస్ వారిచే ఉచితంగా అందజేయడం జరిగింది. సర్పంచి పొట్లూరు ఛాయా గౌతమి ఎంపీటీసీ సభ్యురాలు పల్ల నీలిమ, సిఎస్ఆర్ ఇన్చార్జి ఏ శ్రీనివాస్, శేఖర్ బాబు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య కీర్తనలతో ప్రతిధ్వనించిన గీతం

**● వాగ్గేయకార వైభవంలో విద్యార్థుల ప్రతిభ**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్, సైన్స్ ప్రయోగశాలలో సాంకేతిక పరికరాలతో, కంప్యూటర్‌లతో నిత్యం తలమునకలై కనిపించే విద్యార్థులు అందుకు భిన్నంగా సోమవారం వందల సంఖ్యలో ఒక చోటకు చేరి అన్నమాచార్య కీర్తనలను ఆలపించడంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భక్తి భావంతో ప్రతిద్వనించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో లయబద్ధంగా పదకవితా పితామహుడు అన్నమాచార్య రచించిన కీర్తనలను గొంతెత్తి గానం చేస్తుంటే విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లోని ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో వాగ్గేయకార వైభవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన విద్యా విదానంలో భాగంగా ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు అభ్యసించే విద్యార్థులు మైనర్ సబ్జెక్టుగా ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి ఎంపిక చేసుకుని శిక్షణ పొందుతున్నారని కార్యక్రమ కోర్డినేటర్ డాక్టర్ కె.మాల్యద ఈ సందర్భంగా వెల్లడించారు. సంప్రదాయ కళలను నేర్చుకోవాలని విద్యార్థులు చూపుతున్న ఆసక్తి ఏటా పెరుగుతుండటం సంతోషం కలిగిస్తోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం డైరక్టర్ డాక్టర్ ఎస్.సుష్మారాజ్ మాట్లాడుతూ సంప్రదాయ సంగీతం, నృత్యం పట్ల విద్యార్థులు గీతం అందించే శిక్షణతో చక్కటి ప్రతిభ చాటుతున్నారని అభినందించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులు మేజర్, మైనర్ అంశాలను ఎంపిక చేసుకునే అరుదైన అవకాశం లభిస్తోందన్నారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఇంజనీరంగ్ వంటి వృత్తి విద్యలు అభ్యసిస్తూనే సంగీతం, నృత్యం వంటి సంప్రదాయ కళలలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఇంజనీరింగ్ తదితర డిగ్రీలతో పాటు సంగీతం, నృత్యం వంటి వాటిలో శిక్షణ పొంది సర్టిఫికేట్‌లను అందుకోవడం వారిభవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు, శ్రీద్వారం మ్యూజిక్ అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ ద్వారం వి.కె.జి. త్యాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతీయ సంగీతం గొప్పదనాన్ని, వాగ్గేయ కారుల విశేషాలను ఆయన వివరించారు. సంగీతానికి ఎల్లలు లేవని, సంగీతం మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. అన్నమాచార్య కీర్తనలలో పదసంపద గొప్పదనాన్ని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా తన విద్యార్థి బృందంతో అన్నమాచార్య కీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ వై.గౌతమరావు ముఖ్యఅతిథిని సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 6, 7 తేదీలలో "వాప్ కాన్ 2026"

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** విశ్వా ఆయుర్వేద పరిషద్ ఆంధ్ర ప్రదేశ్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం డా. దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ సంయుక్తంగా "స్వస్థ నారి స్వస్థ భారత్" నినాదంతో ఈ నెల 6, 7 తేదీలలో "వాప్ కాన్ 2026" కార్యక్రమాన్ని బీచ్ రోడ్ నందు గల ఏ యు కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్ర విశ్వా విద్యాలయం శతాబ్ది ఉత్సవలలో భాగంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రంలో డా. దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఏ. పల్లవి మరియు విశ్వా ఆయుర్వేద పరిషద్ ఆంధ్ర ప్రదేశ్ యొక్క ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డు లో కల్వర్టు పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు**



**ఆరిలోవ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు లో గల బి ఎన్ ఆర్ నగర్ లో సోమవారం కల్వర్టు పనులకు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శంకుస్థాపన చేశారు. ఆయనతోపాటు 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ రాష్ట్ర పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు. జీవీఎంసీ నిధులతో సుమారు 14 లక్షల రూపాయలు వ్యయంతో కల్వర్టు ఎక్స్టెన్షన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, బీజేపీ పార్టీ అధ్యక్షులు దొంత ల రమణ ,ప్రధాన కార్యదర్శి, వేమల వేంకటరావు,క్లస్టర్ ఇంచార్జి :మద్దిల రాజేష్, యూనిట్‌ఇంచార్జిస్, చో?నుమూలు శ్రీనివాసరావు,కర్రి వెంకటరామారావు, యువత అధ్యక్షులు కర్రి ప్రకాశరావు, ఖాదర్ భాష జిల్లా నాయకులు కుందూరు కొండమ్మ, బుజ్జమ్మ, ధనలక్ష్మి, రమాదేవి, బి ఎన్ ఆర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోక్సో కేసులో కోర్టు కీలకతీర్పు..

**● 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**

**● రూ.20 వేల జరిమానా**

**● రూ.10 వేల నష్ట పరిహారం**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించి, పెళ్లి పేరుతో అత్యాచారానికి పాల్పడిన ఘటనకు సంబంధించి నమోదైన పోక్సో కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000ల జరిమానా, అలాగే బాధితురాలికి జరిమానాలో 10,000ల నష్ట పరిహారంగా ఇవ్వాలని కోర్టు ఆదేశించడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక తన తండ్రి చనిపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది.ఈ క్రమంలో కుటుంబాన్ని పోషించడానికి తల్లి ఎండాడ ప్రాంతంలో ఓ టిఫిన్ షాప్ లో హెల్పర్ గా పని చేస్తుంది.నిందితుడు అయిన ఆటో డ్రైవర్ వేంపాడ వేణు హరీష్ 16 సంవత్సరాల బాధితురాలికి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో మాయమాటలు చెప్పి, బయటకు తీసుకు వెళ్లి, వివాహం సాకుతో బాధితురాలిపై బలవంతంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం



జరిగింది.సోమవారం ఈ కేసులో విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పోక్సో యాక్ట్ చట్టం నందు విచారణ ముగిసిన తర్వాత నిందితుడు వేంపాడ వేణు హరీష్(20 ),20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.20,000 ల జరిమానా, అలాగే బాధితురాలికి రూ.10,000 ల జరిమానాగా నష్ట పరిహారంగా ఇవ్వాలని కోర్టు తీర్పు వెలువరించడం జరిగింది.

# బడ్జెట్‌కు పరిశ్రమల స్వాగతం

**● ఎంఎస్ఎంఈలు, మౌలిక వసతులపై దృష్టి రాష్ట్రానికి అనుకూలం**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** కేంద్ర బడ్జెట్‌లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు , మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదం చేస్తుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా విశాఖపట్నం దేశస్థాయి వృద్ధి కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ఫాప్సి సభ్యులు అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మీడియాతో మాట్లాడిన ఫాప్సి మాజీ అధ్యక్షుడు కంకటాల మల్లికార్జునరావు మాట్లాడుతూ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంఎస్ఎంఈలకు లక్ష్యిత మద్దతు అందిస్తోందన్నారు. 2026--27 సంవత్సరానికి ఆత్మనిర్భర్ ఇండియా ఫండ్‌కు ప్రతిపాదించిన రూ.4,000 కోట్ల కేటాయింపు చిన్న వ్యాపారాలకు మూలధన ప్రాప్తిని మెరుగుపరుస్తుందని తెలిపారు. టియర్-2, టియర్-3 నగరాల్లో ఎంఎస్ఎంఈలకు మార్కెట్ అవకాశాలు, నిబంధనల అమలులో మార్గదర్శనం అందించేందుకు "కార్పొరేట్ మిత్రాస్" నియామకం ఉపయోగకరమని చెప్పారు. విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల ప్రతిపాదిత ప్రణాళిక నగరాన్ని పోర్టు ఆధారిత వాణిజ్యం, పరిశ్రమ, పర్యాటకం, వ్యవసాయం, సేవల సమగ్ర కేంద్రంగా తీర్చిదిద్దుతుందని అభిప్రాయపడ్డారు. దీని అమలు ద్వారా మౌలిక వసతులు,




లాజిస్టిక్స్, పారిశ్రామిక పార్కులు బలోపేతం అవుతాయని, నిర్మాణం, రవాణా, గిడ్డంగులు, సేవల రంగాల్లో ఎంఎస్ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. వీసీసీఐ అధ్యక్షుడు ఎం. సుధర్షన్ స్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం--పరిశ్రమల సమన్వయం ఉంటే బడ్జెట్ రాష్ట్రానికి మంచి అవకాశాలు తెస్తుందన్నారు. లాజిస్టిక్స్, పోర్టులు, తీర రవాణా, ఫ్రైట్ కారిడార్లపై దృష్టి రాష్ట్ర సముద్ర ఆధారిత సామర్థ్యాలకు అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. ప్రతిపాదిత రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, అధునాతన పదార్థాల తయారీలో పెట్టుబడులకు దోహదం చేస్తుందని తెలిపారు. కంటైనర్ తయారీ, కెమికల్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ పార్కులు, సెమీకండక్టర్ రంగ ప్రోత్సాహకాలు నైపుణ్య, అర్ధనైపుణ్య ఉపాధి అవకాశాలను పెంచుతాయని చెప్పారు. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పి. శోభన్ ప్రకాష్ మాట్లాడుతూ, మూలధన వ్యయాన్ని రూ.12.22 లక్షల కోట్లకు పెంచడం ఉపాధి, పోటీతత్వాన్ని పెంచుతుందని అన్నారు.

# గడువులోగా అర్జీలకు పరిష్కారం చూపకపోతే చర్యలు తప్పవు

- **పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ హెచ్చరిక**
- **పద్మనాభం వ్యవసాయ శాఖ ఏవోకు నోటీసు ఇవ్వాలని ఆదేశాలు**
- **సాధారణ పీజీఆర్ఎస్ కు 290, రెవెన్యూ క్లినిక్ కు 154 వినతులు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపే పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్జీలు తిరిగి రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రావద్దని, సమస్యలకు నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. గడువు దాటినా అర్జీలను పట్టించుకోని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా చెప్పారు. రెవెన్యూ క్లినిక్‌లకు వచ్చే భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో జాప్యం సహించబోమని పేర్కొన్న కలెక్టర్, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా రెవెన్యూ క్లినిక్‌లను అర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ మండలాల రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు. ప్రజల నుంచి వినతులకు సరిగ్గా సమాధానం ఇవ్వకుండా పదేపదే రీ-ఓపెన్ కు కారణమవుతున్న పద్మనాభం వ్యవసాయ శాఖ ఏవోకు నోటీసు ఇవ్వాలని, 48 గంటల్లోగా వివరణ తీసుకొని నివేదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ సత్యవేణిలతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు 444 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూకి సంబంధించి 154, జీవీఎంసీకి చెందినవి 105, పోలీసు 10, ఇతర శాఖలకు సంబంధించినవి 175 వినతులు ఉన్నాయి.

### విశాఖ ఉత్సవ్ బాగా చేశారు... ఐఎఫ్ఆర్ కు సన్నద్ధంగా ఉండండి

పీజీఆర్ఎస్ సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన విశాఖ ఉత్సవ్ నిర్వహణలో అధికారులు బాగా పని చేశారని, సమన్వయంతో విజయవంతంగా జరిపించారని ప్రశంసించారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినందుకు అందరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మరొక కొన్ని రోజుల్లో జరగనున్న ఐ.ఎఫ్.ఆర్. కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించాలని, అధికారులంతా సన్నద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

### స్వర్ణ గ్రామం... స్వర్ణ వార్డు శాఖ పోస్టర్ ఆవిష్కరణ

స్వర్ణాంధ్ర మన సంకల్పం.. విజన్ ఏ 2047 లక్ష్యంతో ఇటీవల పేరు మార్చిన గ్రామ సచివాలయాలకు సంబంధించిన పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు పేరుతో రూపొందించిన ఈ పోస్టర్ను గ్రామవార్డు సచివాలయ కో-ఆర్డినేటర్ ఉషారాణి, జిల్లా కలెక్టర్, జేసీ చేతికి ఇవ్వగా వారు ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# రాష్ట్రాన్ని పాలించడంలో విఫలంచెంది డెవర్షన్ పాలిటిక్స్ చేస్తూ..

**● కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలతో ఫ్లెక్సీలు పెట్టి, శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారు..**

**● వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు**

**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన ఆరోపణలు నేపథ్యంలో హిందువుల మనోభావాలను కించపరిచి, కూటమి నేతలు చేసిన అబద్ధపు ఆరోపణలపై మరియు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి తప్పుడు ప్రచారాలతో ఫ్లెక్సీలను విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం హైవే జంక్షన్ లో దొంగచాటుగా ఎవరు ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితులలో అబద్ధపు ప్రచారం చేసిన కూటమినేతలపై మరియు




ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపై, కఠినమైన చర్యలు తీసుకోవాలని 4వ పట్టణ పోలీసు స్టేషన్ జ× గారిని కోరారు.. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి గారు,సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి గారు,మొల్లి అప్పారావు గారు,రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం గారు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కార్పొరేటర్లు అల్లు శంకరరావు,సాడి పద్మారెడ్డి,పి.వి సురేష్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,రాష్ట్రడజిల్లా నాయకులు,కార్యకర్తలు 5తదితరులు పాల్గొన్నారు.

## ఎం వి ఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించనున్న ఎం వి ఆర్ మీడియా కోఆర్డినేటర్ అవ్వ



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** పారిశ్రామికవేత్త ఎం వి ఆర్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎం వి ఆర్ మీడియా కోఆర్డినేటర్ అవ్వ సోమవారం తెలిపారు. ఎంవిఆర్ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ మరియుఆధ్యాత్మిక కార్యక్రమాలు, మొక్కలు పంపిణీ కార్యక్రమాలు వంటి వాటితో జరిపించేందుకు అవ్వ రెడీ అయ్యారు.

# ఆర్థికాభివృద్ధికి 'మాస్టర్ ప్లాన్'

**- వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో ఆర్థిక వెన్నుదన్నుకు ప్రత్యేక స్థానం**

**- పర్యాటకం, మత్స్యసంపద పెంపునకు భవిష్యత్తు ప్రణాళిక**

**- సేవారంగానికి అభివృద్ధిలో ప్రత్యేక స్థానం**

**- మాస్టర్‌ప్లాన్ రోడ్ల వెంబడి అభివృద్ధికి ఆలోచనలు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** సాగర సోయగాలు.. తూర్పు కనుమల అందాలతో ప్రపంచ పటంలో గుర్తింపు పొందిన విశాఖ ఆర్థికాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా.. పర్యాటక రాజధానిగా గుర్తింపు పొందిన విశాఖను ఆర్థిక రాజధానిగా చేసేందుకు అడుగులు పడుతున్నాయి. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) బృహత్తర ప్రణాళిక ద్వారా విశాఖ ఆర్థిక వనరుల పరిపుష్టికి చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వేగవంతమైన పట్టణీకరణతో పాటు ప్రభుత్వం అందిస్తున్న విధానపరమైన ప్రోత్సాహంతో భవిష్యత్తు బంగారుమయమయ్యేలా ఆర్థిక వెన్నుదన్నుకు బృహత్ ప్రణాళికలో ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. అభ్యంతరాల నుంచి వచ్చిన మార్పుల్ని క్రోడీకరిస్తూ.. ప్రణాళిక సిద్ధమవుతోంది. జీడీపీ పెంచడంలో కీలక పాత్ర వహిస్తున్న రంగాల్ని ప్రోత్సహించేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టాలన్న దానిపై సుదీర్ఘ కసరత్తు చేశారు. దీంతో పాటు మాస్టర్‌ప్లాన్ రహదారుల వెంబడి ప్రత్యేక అభివృద్ధి జోన్లు ఏర్పాటుకు మార్గం సుగమమవుతోంది.

**దేశ జీడీపీలో ముఖ్య పాత్ర పోషించేలా..**

విశాఖపట్నంతో పాటు విజయనగరాన్ని సమగ్రాభివృద్ధి చేసేందుకు ఎంతో అవకాశం ఉంది. సువిశాల సాగరతీరం.. దేశంలో నాలుగో పెద్ద ఓడరేవు.. సహజ సిద్ధమైన ఫిషింగ్ హార్బర్.. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు నిర్మాణ దశలో మరో ఎయిర్‌పోర్టు.. కీలక పారిశ్రామిక సంస్థలు.. మెడ్‌టెక్ జోన్, ఫార్మాసిటీ, సెజ్‌లు, వేలాది ప్రైవేట్ పరిశ్రమలు.. ప్రధాన ఐటీ సంస్థలు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఎకనమిక్ సెక్టార్‌కు సంబంధించి.. దేశానికి కీలకమైన అవకాశాలన్నీ వీఎంఆర్‌డీఏ సొంతం చేసుకుంది. అందుకే.. 2041 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు దేశ జీడీపీలో ముఖ్య పాత్ర పోషించే దిశగా మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. వాస్తవానికి వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేసినప్పటికీ.. కూటమి ప్రభుత్వం వాటిపై అనేక ఆరోపణలు చేసింది. దీంతో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఇందులో వచ్చిన అభ్యంతరాలపై ఇప్పటికే దృష్టి పెట్టింది. ఒకవైపు నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆర్థిక వనరుల సృష్టి విషయంలో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వీటిని అందరికీ ఆమోదయోగ్యంగా పరిష్కరించిన వీఎంఆర్‌డీఏ అధికారులు.. సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ని అప్‌లోడ్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

**పారిశ్రామిక ప్రగతి పరుగులు...**

వీఎంఆర్‌డీఏ పరిధిలో స్టీల్‌ప్లాంట్, విశాఖ పోర్టుట్రస్టు, హిందూస్థాన్ షిప్‌యార్డు, హెచ్‌పీసీఎల్, బీహెచ్ఈఎల్, విశాఖ ఉక్కు కర్మాగారం, ఎన్‌టీపీసీ ప్రధాన పరిశ్రమలుగా తయారీ రంగంలో కీలకమైన వృద్ధి సాధిస్తూ.. విశాఖ ఆర్థికాభివృద్ధిలో ముఖ్యభూమిక పోషిస్తున్నాయి. వీటికి అనుబంధంగా విశాఖపట్నం--చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్, సాగరమాల వంటి కీలక ప్రాజెక్టులు తయారీ రంగంలో ఉపాధి కల్పన జరుగుతోంది. వీటి విస్తరణతో పాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టనుంది. పారిశ్రామిక రంగంలో రాష్ట్ర జీడీపీకి 22 శాతం వీఎంఆర్‌డీఏ అందిస్తోంది. దీని పరిధిలో మొత్తం 7,316 మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు, 23 పారిశ్రామిక పార్కులు, 15 సెజ్‌లుండగా.. 2.3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. వీఎంఆర్‌డీఏ పరిధిలో ఏపీఐఐసీకి 26,615 ఎకరాల భూమి ఉండగా.. ఇందులో 38 శాతం భూమి ఇంకా కేటాయింపులు చేయలేదు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో.. ప్రపంచ స్థాయి పరిశ్రమల్ని ఆకట్టుకునేందుకు అవకాశాలున్నాయి.